ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన వ్యవసాయాధికారి

ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న రాధిక

చిన్నకోడూరు, అక్టోబరు 15,ప్రభాతవార్త : రైతులకు ఎరువులను అధిక ధరలకు అమ్మితే శాఖపరమైన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయశాఖ అధికారి టి. రాధిక అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని చిన్నకోడూరులో పలు ఫర్టిలైజర్ షాపులను ఏవో జయంత్‌తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు అందు బాటులో ఉంచాలన్నారు, అధిక ధరలకు ఎరువులు, విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవన్నారు. రైతులకు ఎరువుల కొరత రాకుండా చూడాలన్నారు. శ్రీరామ ఫర్టిలైజర్ డీలర్ మదూరి శ్రీనివాస్, నాగరాజు, వ్యవ సాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

అందరూ కలిసి మెలసి ఉండాలి : ఎసిపి

సిద్దిపేట అర్బన్, అక్టోబరు 15, ప్రభాతవార్త : భిన్నత్వంలో ఏకత్వంలో అందరూ కలిసి మెలిసి ఉండాలని సిద్దిపేట ఏసీపీ మధు అన్నారు. సిద్దిపేట పట్టణ వన్‌టౌన్ పోలీసు స్టేషన్ ఆవరణలో మంగళవారం టౌన్ సీఐ వాసుదేవరావు ఆధ్వర్యంలో నిర్వహించిన శాంతి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వివిధ మత పెద్దలు,రాజకీయ నాయకులు అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. శాంతి సౌభాతృత్వం ఉంటే అభివృద్ధికి అడుగులు పడుతాయన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు ఎల్లవేళాల అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్నారని తెలిపారు. పట్టణంలో అనుకోకుండా ఏవైనా చిన్న చిన్న సంఘటన జరిగితే అందరూ కలిసి ఐక్యమత్యంగా ఉంటూ సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. సోషల్ మీడియాలో మతాలను,కులాలను రెచ్చగొట్టేలా ఇతరుల మనోభావాలను దెబ్బతీసేలా ఎవరైనా పోస్టులు పెడితే చట్ట పరంగా చర్యలు తప్పవన్నారు. ఏ సమస్య వచ్చినా డయల్ 100కు కాల్ చేయాలన్నారు. వన్‌టౌన్ సీఐ వాసుదేవరావు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. సమావేశంలో వివిధ మతాల పెద్దలు, ప్రజా ప్రతినిధులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

-జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

సంగారెడ్డి బ్యూరో, అక్టోబరు 15 ప్రభాతవార్త: సరళీకృత చెల్లింపుల పథకం(ఎల్ఆర్ఎస్) ద్వారా భూముల క్రమబద్ధీకరణకు వచ్చిన దర ఖాస్తులను పూర్తిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అధికారు లను ఆదేశించారు. మంగళవారం మెదక్ మున్సిపాలిటీ పరిధిలో అవు సులపల్లి రెండవ వార్డులో సంబంధిత అధికారులతో కలిసి సరళీకృత చెల్లింపుల పథకం (ఎల్ఆర్ఎస్) ద్వారా భూములు క్రమబద్ధీకరణపై అద నపు కలెక్టర్ వెంకటేశ్వర్లు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ మున్సిపాలిటీ పరిధిలో 3782 ఎల్ఆర్ ఎస్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలన్నారు.జిల్లాలోని మున్సిపల్ పరిధిలోని అక్రమ లేఅవుట్‌ల క్రమబద్ధీకరణ పారదర్శకంగా చేపట్టాల న్నారు. జిల్లాలోని మున్సిపాలిటీల పరిధిలో క్రమబద్ధీకరణకు వచ్చిన దరఖాస్తులను శాఖల సమన్వయంతో క్రమబద్ధీకరణ క్రమంలో తప్పని సరిగా క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో ఈడీఎం సందీప్, ఇరిగేషన్ ఈఈ, రెవెన్యూ ఆర్ఐ లక్ష్మణ్, మున్సిపాలిటీ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

నేడు నారాయణఖేడ్‌కు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి రాక

నారాయణఖేడ్, అక్టోబరు 15 ప్రభాతవార్త: నేడు(బుధవారం) నారా యణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేటలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన ప్రారంభోత్సవానికి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ రానున్నట్లు ఎమ్మెల్యే డాక్టరు పట్లోళ్ల సంజీవరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 12.30 గంటలకు నిజాంపేటలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవ నాన్ని ప్రారంభిస్తారని చెప్పారు. మధ్యాహ్నం 2.30 గంటలకు సిర్గా పూర్ మండలం వాసర్ గ్రామంలో నూతనంగా నిర్మించనున్న ఇంటిగ్రే టేడ్ పాఠశాల భవనం నిర్మాణం పనులకు శంకుస్థాపన చేస్తారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమానికి జహీరాబాద్ ఎంపీ సురేష్‌శెట్కార్ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు.

నేడు బస్వాపూర్‌కు...

పుల్కల్, అక్టోబరు 15, ప్రభాతవార్త : మండల పరిధిలోని బస్వా పూర్‌లో ఈనెల 16వ తేదీన నిర్వహించే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణానికి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి దామోదర్ రాజనర్సింహా హాజరువుతున్నట్లు అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేరు వేరు ప్రకటలో పేర్కొన్నారు. ఉదయం 11 గంట లకు గ్రామంలోని 25 ఎకరాల్లో పాఠశాల భవన నిర్మాణానికి మంత్రి దామోదర్ రాజనర్సింహా భూమి పూజ నిర్వహించి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారన్నారు. కార్యక్రమానికి నియోజకవర్గంలోని ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యాభిమానులు పెద్దసంఖ్యలో చేరుకుని కార్యక్రమాన్ని జయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సూచించారు.

సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి

రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

సచివాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన రామచందర్‌గౌడ్

రామాయంపేట, అక్టోబరు 15, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం అధి కారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజెప్పాలని రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. టీపీసీసీ అధికార ప్రతినిధి పల్లె రామచంద్రగౌడ్ సచివాలయంలో మంత్రి పొన్న ప్రభాకర్‌ను కలవగా ఆయన పై విధం గా చెప్పారు. రాష్ట్ర టీపీసీసీ అధికార ప్రతినిధి పల్లె రాంచందర్‌గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు చూసి ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని మంత్రి పొన్నం దృష్టికి తీసుకె ళ్లారు. సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి చేకూర్చే విధంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషిచేస్తున్నట్లు మంత్రి వివరించారు. ఇందిరమ్మ కమిటీలు వేయడం చాలా సంతోషమని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును మెచ్చు కుంటున్నట్లు తెలిపారు. పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్‌ను, ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్‌రావును, మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే హనుమంతరావును కూడా రామచంద్రగౌడ్ కలిశారు.

వృధాగా పోతున్న భగీరథ నీరు...!

హుస్నాబాద్ రూరల్, అక్టోబరు 15, ప్రభాతవార్త: ప్రజలకు సురక్షిత మంచినీటిని అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథ ద్వారా అందిస్తున్న నీరు పలుచోట్ల నిర్వహణ లోపంతో వృధాగా పోతుంది.హుస్నాబాద్ మండలంలోని పందిల్లలో జరుగుతన్న జాతీయ రహదారిలోగల మిషన్ భగీరథ పైప్‌లైన్లు(వాల్స్) లీకై సుమారు మూడు గంటల వరకు నీరు ఎగిసి పడుతూ వృదాగా పోయిందని గ్రామస్థులు అందించిన సమాచారం మేరకు తెలుస్తోంది. నీరు ఎగిసి పడుతుండడ డంతో వాహనదారులు తమ వాహనాలను కడుక్కుని వెళ్లినట్లు తెలు స్తోంది. ఈ విషయాన్ని మిషన్ భగీరథ అధికారుల దృష్టికి తీసుకెళ్లేం దుకు ఎంత ప్రయత్నించినా అందుబాటులోకి రాకపోవడంతో దాదాపు మూడు గంటలు నీరు వృదా అయిందని స్థానికులు చెబుతున్నారు.

వృదాగా పోతున్న మిషన్ భగీరథ నీరు

పెండింగ్ ధరణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

సంగారెడ్డి బ్యూరో, అక్టోబరు 15 ప్రభాతవార్త: పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించేందుకు రోజు వారి లక్ష్యాలను కేటాయిం చుకోవాలని తహసీల్దార్లకు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ సూచించారు.మంగళవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ధరణి దరఖాస్తుల పెం డెన్సీపై సంబంధిత తహసీల్దార్లతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి తీసుకున్న చర్యలపై మం డలాల వారీగా తహసీల్దార్లను అడిగి తెలుసుకు న్నారు. రికార్డులు పరిశీలించి క్షేత్రస్థాయిలో విచా రణ చేసిన తరువాత సంబంధిత దరఖాస్తుల ఆన్ లైన్‌లో అప్‌డేట్ చేసి పరిష్కరించాలని అన్నారు. జిల్లాలో పెండెన్సీలో 3 వేల ధరణి దరఖాస్తులు ఉన్నాయని తెలిపారు. 30 జూన్ వరకు పెండింగ్ ధరణి దరఖాస్తులను వెంటనే కలెక్టరేట్ సూపరిం టిండెంట్‌తో సమన్వయం చేసుకొని ముగించాల న్నారు. దరఖాస్తులకు ముగింపుకు వారం గడువు తేదీ ఇస్తున్నట్లు తెలిపారు. జెన్యూన్ పట్టాదారు విషయంలో తీసుకుంటున్న చర్యలను అడిగి

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

తెలుసుకున్నారు. ఇనాం కేసు విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. డేటా కరెక్షన్ దరఖాస్తులు క్షేత్రస్థాయి విచారణ చేపట్టి పరిష్క రించాలన్నారు. మ్యూటేషన్ వంటి దరఖాస్తులను రికార్డులు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, గ్రామ స్థాయి రీ సెటిల్‌మెంట్ రికార్డ్స్ (ఆర్ఎస్ఆర్) విషయంలో కాస్రా, సంబంధిత బేస్ రికార్డు ప్రకా రం చర్యలు తీసుకోవాలన్నారు. ధరణి దరఖాస్తు లను తిరస్కరించిన పక్షంలో అందుకు స్పష్టమైన కారణాలు, సంబంధిత ఆధారిత డాక్యుమెంట్లు స్పష్టంగా అప్‌లోడ్ చేయాలని, అలా చేయడం వల్ల ప్రజలకు ఎందుకు దరఖాస్తు తిరస్కరించారనేది అర్థమవుతుందని ఆయన పేర్కొన్నారు. కొన్ని సమస్యలు తహసీల్దార్ స్థాయిలో, మరికొన్ని సమస్యలు రెవెన్యూ డివిజన్ అధికారి స్థాయిలో, మరికొన్ని సమస్యలు కలెక్టర్ స్థాయిలో ఉన్న దరఖాస్తులపై పక్క ప్రణాళికతో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని మండలాల తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ధాన్యం కొనుగోళ్లకు పకడ్బందీ ఏర్పాట్లు

4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లకు రంగం సిద్ధం

ఇప్పటికే పలు గ్రామాల్లో ప్రారంభమైన కేంద్రాలు

ఏ గ్రేడ్‌కు రూ.2320, కామన్ గ్రేడ్‌కు రూ.2300

సన్నరకం వడ్లకు అదనంగా రూ.500 బోనస్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : జిల్లాలో ఖరీఫ్ సీజనల్ ధాన్యాన్ని కొనుగోలు చేయ డానికి పౌర సరఫరాలశాఖ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లాలో 417 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఐకెపి 211, పిఏసిఎస్ 200, మెప్మా 6 సెంటర్ల ద్వారా ధాన్యం కొనుగోలు చేయ నున్నారు. ఇప్పటికే జిల్లాలోని హుస్నాబాద్, దుబ్బాక, సిద్దిపేట నియోజకవర్గాల్లోని వివిధ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఐకెపి ఆధ్వ ర్యంలో 19, పిఏసిఎస్ 4 సెంటర్లలో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. ధాన్యం సేకరణలో పారదర్శకత, నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ రైతులకు ప్రభుత్వం అందించే మద్దతు ధర అందిం చడంతో పాటు కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తేమ శాతం చూసే యంత్రాలతోపాటు ఎలక్ట్రానిక్ కాం టాలు, టార్పాలిన్ కవర్లు, గన్నీ బ్యాగులును సం బంధిత శాఖ అధికారులు సిద్ధం చేశారు. జిల్లాలో రంగనాయకసాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ రిజర్వాయర్లు ఉండడంతో రైతులు ఎక్కువ మొత్తంలో వరి సాగు చేశారు.

అక్కన్నపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డిఎస్ఓ తనూజ

4 లక్షల మెట్రిక్‌టన్నుల ధాన్యం కొనుగోళ్లకు రంగం సిద్ధం

జిల్లాలో ఈ ఏడు ఖరీఫ్ సీజన్‌లో 417 కొను గోలు కేంద్రాల ద్వారా 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడానికి రంగం సిద్ధం చేశారు. 3 లక్షల 25 వేల మెట్రిక్ టన్నుల దొడ్డురకం ధాన్యం, 75 వేల మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యం కొను గోలు చేయనున్నారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ. 2320, కామన్ గ్రేడ్ రకానికి రూ.2300 క్వింటా లకు చెల్లించనున్నారు. అలాగే సన్నరకం ధాన్యానికి ఈ ఏడు నుంచి ప్రభుత్వం రూ.500 బోనస్ ప్రకటించిన విషయం తెలిసిందే.

రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు

డిఎస్ఓ తనూజ

జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతు లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి తనూజ తెలిపారు.

రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధరను పొందాలన్నారు. ధాన్యంలో తేమ శాతం లేకుండా అరబెట్టి తీసుకరావాలన్నారు. కొనుగోలు కేంద్రాల లో గన్నీ బ్యాగులను అవసరం మేరకు అందు బాటులో ఉంచడం జరుగుతుందన్నారు. ధాన్యం ఎగుమతి, దిగుమతితో పాటు హమాలీల కోరత రాకుండా ప్రణాళిక బద్దంగా చర్యలు తీసు కుంటున్నామని తెలిపారు.కొరత లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

బాధితుడికి సంక్లిష్టమైన రక్తనాళాల ప్రక్రియ ఆపరేషన్ విజయవంతం

సిద్దిపేట రూరల్, అక్టోబరు 15,ప్రభాతవార్త : సికింద్రాబాద్ యశోద ఆసు పత్రిలో తీవ్రమైన ఎడమ కాలునొప్పి వాపు, పుట్ అల్సర్ వంటి గాయాలతో బాధపడుతున్న 67 ఏళ్ల బాలనర్సుకు సంక్లిష్టమైన రక్తనాళాల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసినట్లు ప్రముఖ వాస్కులర్ సర్జన్ డాక్టర్ ప్రభాకర్, సీనియర్ కన్సల్టెంట్ వాస్కులర్,ఎండోవాస్కులర్ సర్జన్,డయాబెటిక్ పుట్ స్పెషలిస్ట్ నేతృత్వంలో ఎలాంటి అడ్డంకులు లేకుండా అపరేషన్ పూర్తి చేసినట్లు వారు తెలిపారు. సిద్దిపేట పట్టణ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఆసుపత్రిలో ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడం జరుగుతుందన్నారు. సమావేశంలో ఆసుపత్రి ప్రతినిధి రాజిరెడ్డి, సురేష్, కాటం బాలనర్సు తదితరులు పాల్గొన్నారు.

దేవాదాయ ధర్మాదాయ శాఖలో ఉద్యోగుల దీనస్థితి

భద్రత లేని జీవులు...భృతి లేని బతుకులు

ఉద్యోగం పూర్తయినా ఉత్తిచేతులతోనే ఇంటికి

పదవి పోయిందా... విలువలేదు గోవిందా

పావన్నపేట, అక్టోబరు 15, ప్రభాతవార్త:

శేషజీవితం చింతతో అన్నట్లుగా ఉంది దేవాదయ ధర్మాదాయ శాఖ ఉద్యోగుల పరిస్థితి. దేవాదాయ ధర్మాదాయ శాఖలో రాష్ట్రంలో సుమారుగా 573 ఆలయాలు 6ఎ, 6బి, 6సి దేవాలయాలు ఉన్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లాలో 6ఎ, 6బి, 6సి ఆలయాలు సుమారుగా 36వరకు ఉన్నాయి. 6సి కింద 11 ఆలయాలు, 6బి కింద 12, 6ఎలో 13 ఆలయాలు ఇఒ, సూపరిండెంట్, అసిస్టెంట్ కమిషనర్ స్థాయి అధికారుల పర్యవేక్షణలో కొనసాగుతుండగా మరి కొన్ని 6ఎ కింద ఏడుపాయల వనదుర్గా భవాని మాత, గణేష్ గడ్డ గణపతి ఆలయం, బొంతపల్లి వీరభద్ర స్వామ, కొండపోచమ్మ, రేగుల గుంట మల్లన్న, ఝరాసంగంలో శ్రీకేతకి సంగమేశ్వర స్వామి ఆలయం, నచారంలో నరసింహా స్వామి, సిద్దిపేటలో కోటి లింగాల, వెంకటేశ్వర, బీరంగూడ లో భ్రమరాంబిక సమేత మల్లికార్జునస్వామి ఆల యాలు ఉన్నాయి. ఆయా ఆలయాల సంవత్సరం ఆదాయం అనుసరించి వాటి పరిణతి నిర్ణయిస్తారు. 2 లక్షల నుంచి 30 లక్షల వరకు ఆదాయం సమ కూర్చే ఆలయాలను 6సి ఆలయంగా, 50లక్షలకు వరకు ఆదాయం వస్తున్న ఆలయాలను 6బిగా, 70 లక్షల నుంచి కోట్ల రూపాయల వరకు ఆదాయం వచ్చే ఆలయాలను 6ఏగా గుర్తిస్తారు. ఆలయాల పరిణతిని బట్టి అధికారులను సైతం కేటాయిస్తారు. ఆలయాల ఆదాయం మెరుగుపడినా ఆలయాల స్థాయి పెంచకపోవడంతో ఆలయ ఆలయాల్లో పని చేస్తున్న సిబ్బందికి పనిభారంతో పాటు వారు గ్రాటువిటీ రాక పెన్షన్ సౌకర్యం లేక తీవ్రంగా నష్టపోతున్నారు.

ఆదాయం మెరుగు-పరిణితి కనుమరుగు..

ఆలయానికి ఏడాదికి వచ్చే ఆదాయంను అను సరించి దేవాలయంస్థాయి పెరగకపోవడంతో పాటు

ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయం దృశ్యం

సిబ్బంది కొరతతో ఆలయాల్లో ఇష్టారీతిన అర్హత లేని సిబ్బందిని నియమింఉకుంటూ ఆలయాల సొత్తును ఇష్టారీతిన ఖర్చుచేస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినపస్తోంది. ఆలయాలకు శాశ్వాత సిబ్బంది లేక అరకొర సిబ్బందితో ఆలయాల నిర్వాహణ కొరవడి భక్తులు సమర్పించిన సొత్తు వృధా చేయ డంతో ఆలయాలు అభివృద్ధికి నోచుకోలేకపోతు న్నాయి. ఆలయానికి వచ్చే భక్తులు తమ మొక్కు బడిలో భాగంగా చెల్లించుకుంటున్న కానుకలు 10 నుంచి 12 కోట్ల రూపాయల వరకు వస్తున్నా ఆలయ పరిణతి పెంచక పోవడంతో ఆలయల్లో ఖర్చులు ఇష్టారీతిన చేస్తున్నారే తప్ప భక్తులకు మాత్రం సౌకర్యాలు కల్పించడంలో విఫలమవుతున్నారని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

పదోన్నతి రాదు-బదిలీ చేయరు...

దేవాదాయ ధర్మాదాయ శాఖలో ఆలయాల ఆదా యం 10కోట్ల మేర మెరుగుపడినా వాటి పరిణతి పెంపొందించకపోవడంతో ఆలయాల నిర్వాహణ లోపాలతో కొట్టుమిట్టాడుతున్నాయి. ఆలయాల్లో పని చేస్తున్న సిబ్బందికి సైతం పదోన్నతులు లేక ఆలయాల పరిణతి పెంచాక బదిలీలు లేక భద్రత లేని జీవులుగా కొనసాగుతున్నారు. ఏండ్ల తరబడి పని చేసి పదవీ విరమణ పొందాక ఉట్టి చేతుల తోనే ఇండ్లకు చేరుకోవాల్సిన దయనీయ దుస్థితి నెలకొంది. శేషజీవితం దుర్భరంగా గడుపుకోవా ల్సిన దయనీయ స్థితిలో ఉద్యోగులు ఉంటున్నారు. ఆలయానికి ఏడాదికి కోటి రూపాయల ఆదాయం వస్తున్నట్లయితే ఆలయ ఈఒతమ ఉన్నతాధికారు లకు పరణతి పెంపుకొరకు ప్రతిపాదనలు పంపాల్సి ఉండగా ఆలయ ఈఒలు తమకేం పట్టనట్లుగా ప్రతిపాదనలు పంపినట్లు దాఖలాలు కానరావడం లేదు. ఫలితంగా సిబ్బందికి పదోన్నతులు రాక ఆలయాలకు అసిస్టెంట్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్ స్థాయి అధికారులు రాక కేవలం ఈఒ స్థాయి అధికారులతోనే పర్యవేక్షణ కొనసాగుతోంది. ప్రభుత్వం స్పందించి ఆలయాలను ఆదాయం అనుసరించి పరిణతి పెంపొందించి ఆలయాల అభివృద్ధితో పటు సిబ్బందికి సరైన న్యాయం చేయాల్సిన అవసరం ఉందని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

అల్లాదుర్గంలో ప్రారంభంకానున్న కోర్టు భవనాన్ని పరిశీలిస్తున్న జితేందర్

వార్త ప్రభావం

కోర్టు భవనాన్ని పరిశీలించిన న్యాయమూర్తి

అల్లాదుర్గం, అక్టోబరు 15, ప్రభాతవార్త: మండల కేంద్రంలో త్వరలో ప్రారంభం కానున్న మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు భవనాన్ని మంగళవారం సీనియర్ సివిల్ జడ్జి జితేందర్ పరిశీలించారు. మంగళవారం ప్రభాతవార్త ప్రారంభోత్సవానికి సోచుకోని కోర్టు భవనం భవనం నిర్మించి ఏడాది పూర్తి, అలంకార ప్రాయంగా మున్సిఫ్ కోర్టు భవనం శీర్షికతో ప్రమరితమైన వార్త కథనానికి సివిల్ జడ్జి స్పందించి కోర్టు పరిసరాలను, భవనాన్ని పరిశీలం చారు. కోర్టు పరిసరాల్లో పేరుకుపోయిన పిచ్చి మొక్కలను తొలగించాలని అధికారులకు సూచించారు. కోర్టులో మంచినీటి సౌకర్యం ఏర్పాటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కోర్టును త్వరలోనే ప్రారంభిస్తామని జితేందర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో మెదక్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుభాష్‌గౌడ్, న్యాయవాదులు ఎం సంగమేశ్వర్, లక్ష్మణ్ నాయక్, దుర్గారెడ్డి, తహసీల్దార్ మల్లయ్య, ఎస్ఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఎఎస్ఐ దేవిదాస్, పంచాయితీ కార్యదర్శి ప్రభాకర్ నాయకులు పాల్గొన్నారు.

గాంధీ భవన్‌లో ఉమ్మడి జిల్లా సమావేశం

-పాల్గొన్న సెట్విన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి

సమీక్ష సమావేశంలో పాల్గొన్న సెట్విన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి

జహీరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త: హైదరాబాద్‌లోని గాంధీభవన్ లో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మెదక్ జిల్లా నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ఎఐసిసి ప్రధాన కార్యదర్శి దీపాదాస్ మున్షి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి దామోదర్ రాజనర్సింహా, మంత్రులు పొన్నం ప్రభాకర్, ఎఐసిసి కార్యదర్శి విశ్వనాథన్, రాష్ట్ర సెట్విన్ చైర్మన్ యన్ గిరిధర్‌రెడ్డిలతో పాటు రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు. త్వరలో జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నాయకులు మంత్రులు, అధ్యక్షులు అవగాహన కల్పించారు.

అకాల వర్షం.. అపార నష్టం...

-వందలాది ఎకరాల్లో నేలకొరిగిన వరి

పుల్కల్, అక్టోబరు 15, ప్రభాతవార్త:

ఉమ్మడి పుల్కల్ మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం సాయం త్రం గాలివానతో కూడుకున్న భారీ వర్షం బీభత్సం సృష్టించింది. సాయం త్రం ఒక్కసిరిగా వాతావరణం చల్లబడటం, ఉరుములు, మెరుపులతో భారీ వర్షం గంటపాటు పడటంతో ఆరుగాలంకష్టించి రైతులు పండిస్తున్న పంటలు ఏపుగా పెరిగిన వంట పంట పూర్తిగా నేలపాలయ్యాయి. పుల్కల్ మండం లోని గొంగ్లూర్, ఇసోజిపేట, కోడూర్, మిన్‌పూర్, చౌటకూరు మండలంలోని కోర్పోలు, సుల్తాన్‌పూర్, గంగోజిపేట, వెండికోలు, శివంపేట, చక్రియాల తదితర గ్రామాల్లో వందలాది ఎకరాల్లో వరి పైరు నేలకొరిగింది. పంటలు నేలపాలుకావడంతోటు మెరుపుల ప్రభావానికి పెద్దఎత్తున శబ్దాలు రావడం తో ప్రజలు భయాందోళనకు గుర య్యారు. పక్షం రోజుల వ్యవధిలో వరి పంట కోతకు వచ్చేదని, ఆకాల వర్షంతో వరి పంట పూర్తిగా నేలకొరింగిందని చక్రియాల్ గ్రామానికి చెందిన రైతు బక్కారెడ్డిగారి వెంకట్‌రాంరెడ్డి విచారం వ్యక్తం చేశారు. 5 ఎకరాల్లో వరి పంటలను సాగు చేస్తున్నట్లు, అప్పులు చేసి పంటలు సాగుచేసుకుంటుంటే చేతికి అందివచ్చే సమయంలో వర్షానికి నాటిపాలు కావడం ఆందోళనగా ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. చక్రియాల్ గ్రామానికి చెందిన రైతు వీరారెడ్డి మాట్లాడుతూ తను 15 ఎకరాల్లో (సొంత భూమితో పాటు కౌలు భూమిలో) వరి పంటను సాగుచేసుకుంటున్నట్లు వివరించారు. పంటల సాగుకు చేసిన అప్పులు తడిసి మోపెడయ్యాయని, పంట చేతికొచ్చాక చేసిన అప్పులు తీర్చుకుందామంటే అకాల వర్షాలు తమ ఆశలపై నీళ్లు చల్లాయని ఆందోళన వ్యక్తం చేశారు.

భారీ వర్షానికి నేలకొరగిన వరి వంట దృశ్యం

పిడుగుపాటుకు యువకుడి మృతి

పుల్కల్, అక్టోబరు 15, ప్రభాతవార్త: మండల పరిధిలోని కోడూర్ గ్రామా నికి చెందిన యువకుడు పిగుడుపాటుకు గురై మృతి చెందిన సంఘటన సోమవారం సాయంత్రం జరిగింది. గ్రామానికి చెందిన తలారి రాహుల్ వంశీ (22) పొలానికి వెళ్లి బోరు మోటారు వద్ద పనులు చేసుకుంటున్న తరుణం లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసి పెద్దశబ్దంతో పిడుగు పడటంతో రాహుల్ వంశీ అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసు కున్న కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించగా మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సంగారెడ్డిలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్

పద్యనాటకాలు తెలుగు భాషా సంపద

రంగస్థల కళాకారులను సత్కరించిన దృశ్యం

చిక్కడపల్లి, అక్టోబరు 15 ప్రభాతవార్త:

పద్య, పౌరాణిక, నాటక, సాహిత్యం తెలుగు భాషా సంపద అని ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఎం.కె.రాము అన్నారు. ఈ సంపదను పరిరక్షించుకుని ముందు తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంతో పాటు సమాజంపై ఉందన్నారు. చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళావేంకట దీక్షితులు కళావేదికపై గానసభ సౌజన్యంతో ఆరాధన సాంస్కృతిక సంస్థ అధినేత లోకం కృష్ణయ్య నిర్వహణలో ఐదు రోజుల పాటు జరిగే పద్యనాటకోత్సవాల వైభవంగా ప్రారంభమయ్యాయి. తిరుపతి వెంకటకవులు రచించిన 'పాండవోద్యోగ విజయాలు-పౌరాణిక పద్యనాటకం'లోని ద్వారక దృశ్య మయసభ' ప్రదర్శన జరిగింది. దుర్యోధనుని భంగపాటు దృశ్యాల ప్రదర్శన జరిగింది. దుర్యోధనునిగా సళ్వాచారి రసవత్తరంగా నటించగా, కృష్ణుడిగా బాబూరాజు పద్యపఠనంతో ప్రేక్షక ప్రశంస అందుకున్నారు. అర్జునునిగా నారాయణస్వామి దృశ్యం రక్తికటించారు. అనంతరం సభాకార్యక్రమంలో డాక్టర్ ఎం.కె.రాము పాల్గొని బాబురావు, సాళ్వాచారి, నారాయణస్వామిలను సత్కరించి ప్రసంగించారు. తిరుపతి వెంకటకవులు పద్యాలు గ్రామీణ ప్రాంతాల రైతుల నోట కూడా నాటికాలంలో వినవచ్చేవన్నారు. యువకళావాహిని అధినేత లంకా లక్ష్మినారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కళాపోషకులు వీరభోగ వసంతరాయలు, ఉమర్‌ఖాన్ ఆలీ తదితరులు పాల్గొన్నారు.

గాంధీనగర్ డివిజన్‌లో వాటర్‌బోర్డు, సీవరేజ్ సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు

వాటర్‌బోర్డు ఎండి అశోకరెడ్డికి వినతిపత్రాన్ని ఇస్తున్న గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్

చిక్కడపల్లి, అక్టోబరు 15 ప్రభాతవార్త:

గాంధీనగర్ డివిజన్‌లో వాటర్‌బోర్డుకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని బోర్డు మేనేజింగ్ డైరెక్టర్ అశోకరెడ్డి అన్నారు. మంగవారం గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్, బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయకుమార్‌తో కలిసి డివిజన్‌లో సమస్యలపై వినతిపత్రాన్ని సమర్పించారు. గత నాలుగు నెలలుగా చిక్కడపల్లితో పాటు పలు బస్తీల్లో కలుషిత నీటిసరఫరా వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇది వరకే ఫిర్యాదులు కూడా చేయడం జరిగిందని, ఇంతవరకు చర్యలు లేవని అన్నారు. రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ స్పందించి అధికారులకు సూచనలు కూడా చేశారని ఎండి దృష్టికి తీసుకువచ్చారు. పెండింగ్‌లో ఉన్న నూతన మంచినీటి పైప్‌లైన్‌తో పాటు డ్రైనేజీ పైప్‌లైన్ సమస్యలను పరిష్కరించాలని, నిధులు కూడా మంజూరు చేసి అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. వెంటనే స్పందించిన అశోకరెడ్డిసమస్యల పరిష్కరించడంతో పాటు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్‌కు ఘన సన్మానం

- సమగ్ర కుల గణన పట్ల కల్లుగీతా సంఘాల సమన్వయ కమిటీ హర్షం

టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను సన్మానిస్తున్న తెలంగాణ గౌడ సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాల్‌రాజ్‌గౌడ్, వెంకన్నగౌడ్‌లు.

హైదరాబాద్ అక్టోబర్ 15 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సమగ్ర కుల గణన చేపడుతున్నందుకు హర్షిస్తూ మంగళవారం తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాలరాజుగౌడ్, రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్‌లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర కుల గణనలో మహేష్ కుమార్‌గౌడ్ మరుకైన పాత్ర పోషిస్తున్నారని అందుకు తమ సమన్వయ కమిటీ తరపున అభినందలు తెలుపుతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ కులగణన నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. సీఏం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్న ప్రభాకర్, మధుయాస్కీగౌడ్, వి.హనుమంత్‌రావ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. మహేష్ కుమార్ గౌడ్‌ను సన్మానించిన వారిలో గౌడ ఐక్య సాధన సమితి అధ్యక్షులు అంబాల నారాయణగౌడ్, బిసి ఫెడరేషన్ అధ్యక్షులు దుర్గయ్యగౌడ్, టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి బండి సుధాకర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

కల్లు డిపో టిసిఎస్ ఎన్నికలు..

నియామక పత్రాలను అందజేస్తున్న ఎన్నికల అధికారి రఫీ యుద్దీన్

పేట్ బషీరాబాద్, అక్టోబర్ 15, ప్రభాతవార్త

సుభాష్‌నగర్ కల్లు డిపో టిసిఎస్ ఎన్నికలు మంగళవారం జరిగాయి. సీనియర్ ఇన్స్‌పెక్టర్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ఎన్నికల అధికారి రఫీ యుద్దీన్, ఎక్సైజ్ అధికారుల నేతృత్వంలో గౌడ సంఘం సభ్యుల సమక్షంలో ఎన్నికలు జరగగా, పలువురిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అంతటి శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా కె.రాజేష్‌గౌడ్, డైరెక్టర్లుగా నరసింహాగౌడ్, నాగభూషణంగౌడ్, పద్మలను ఎన్నుకున్నారు. ఎన్నికైన వారికి ఎన్నికల అధికారి రఫీ యుద్దిన్ గౌడ సంఘం సభ్యుల సమక్షంలో నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ అంతటి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ గౌడ సంఘం సభ్యుల సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతానని తెలిపారు.

కరెంటు కష్టాలు లేకుండా పని చేస్తా : డిఇ రమేష్‌చంద్ర

నార్సింగి, అక్టోబర్ 15 ప్రభాతవార్త :

కరెంటు కష్టాలు లేకుండా, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఇబ్రహీంభాగ్ డివిజన్ డిఇ రమేష్‌చంద్ర పేర్కొన్నారు. ఇన్నాళ్లు ఇక్కడ పని చేసిన డిఇ శివశంకర్ రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ డిఇ(టెక్నికల్)గా బదిలీ అయ్యారు. మంగళవారం రమేష్‌చంద్ర తన కార్యాలయంలో డిఇగా బాధ్యతలు తీసుకున్నారు. ఎడిఇ అంబేద్కర్, ఏఇ ప్రదీప్ కుమార్‌లతో పాటు సిబ్బంది షాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛాలిచ్చి స్వాగతం పలికారు. డివిజన్ పరిధిలో పని చేస్తున్న అధికారులు, సిబ్బంది అందరితో సమావేశమై పరిచయం చేసుకున్నారు. డివిజన్ పరిధిలో ఎక్కడెక్కడ కరెంటు సమస్యలున్నాయి? ఎలాంటి సమస్యలున్నాయి? వాటిని అధిగమించాలంటే తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటీ? సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు వంటి అన్ని అంశాలపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మనకు అప్పగించిన పనిని ఇష్టంగా, సమన్వయంతో చేసి మంచి పేరు తెచ్చుకుందామని సిబ్బందికి సూచించారు. పని విషయంలో అధికారులు, సిబ్బంది అంతా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నాణ్యమైన కరెంటును సరఫరా చేసే విషయంలో, ప్రజల ఇబ్బందులను

ఇబ్రహీంభాగ్ నూతన డిఇ రమేష్‌చంద్రకు పుష్పగుచ్ఛాలిచ్చి శుభాకాంక్షలు తెలుపుతున్న విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది.

వేగంగా పరిష్కరించే విషయంలో రాజీ పడవద్దని తెలిపారు. ఏ సమయంలో కరెంటు సమస్య వచ్చినా నిమిషాల వ్యవధిలోనే పరిష్కరించి, విద్యుత్ వినియోగదారుల మద్దతు పొందుదామని స్పష్టం చేశారు. మెరుగైన సేవలు అందించేందుకు సర్వశక్తులు ఒడ్డుదామని, ఇటు ప్రజలు, అటు పై అధికారుల మెప్పు పొందుదామని నూతనంగా బాధ్యతలు తీసుకున్న డిఇ రమేష్‌చంద్ర ఉద్యోగులకు దిశానిర్దేశం చేశారు. డిఇని సన్మానించిన వారిలో ఎఇలు నరేందర్, జాని మొహినుద్దీన్, దుర్గాప్రసాద్, సంతోష్ విద్యుత్ ఉద్యోగుల సంఘం నేత భాస్కర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

ఖులి ఖుతుబ్‌షా నగరాభివృద్ధి సంస్థ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

సమావేశంలో మాట్లాడుతున్న సయ్యద్ షామ్‌సుద్దీన్ ఖాద్రి, సంజీవ్ థోటి, మహ్మద్ వధమ్, ఆర్.సిద్ధప్ప తదితర నాయకులు

నాంపల్లి, అక్టోబరు 15 ప్రభాతవార్త :

ఖులీ ఖుతుబ్‌షా నగరాభివృద్ధి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల హక్కులను కాపాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఖులీ ఖుతుబ్‌షా అర్బన్ డెవపల్‌మెంట్ అథారిటీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న సంఘం అధ్యక్షుడు సయ్యద్ షామ్‌సుద్దీన్ ఖాద్రి వర్కింగ్ ప్రెసిడెంట్ సంజీవ్ థోటి, ప్రధాన కార్యదర్శి మహ్మద్ వధమ్, ఉపాధ్యక్షుడు ఆర్.సిద్ధప్ప తదితర నాయకులతో కలిసి మాట్లాడుతూ ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యంగా సంస్థ ఉద్యోగులకు గత మూడు నెలల నుండి జీతభత్యాలు లేవని, పై అధికారులకు తెలిపినా నిమ్మకునీరెత్తినట్లు ఏమాత్రం స్పందన లేదని, ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని తక్షణమే జీతభత్యాలు విడుదల చేయాలని కోరారు. అలాగే సంస్థలో ఇతర డిపార్టుమెంట్ల నుండి చాలాకాలం (10 సంవత్సరాలుకుపైగా) వచ్చి విధులు నిర్వహిస్తున్న అధికారులు తమపై పెత్తనం చేస్తూ అనవసరపు అధికారాలు చలాయిస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. ప్రభుత్వం డిప్యుటేషన్‌పై వచ్చిన ఆయా అధికారులును వెంటనే బదలీ చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాక కొంతమంది ఎన్‌ఎంఆర్‌ల ఉద్యోగులు టైమ్‌స్కేల్‌కు అర్హతవున్నా ఇప్పటివరకు చొరవచూపక కాలయాపన చేస్తున్నారని; సంస్థ శాశ్వత ఉద్యోగులు, టైమ్‌స్కేల్ ఎన్‌ఎంఆర్‌ల ఉద్యోగుల కాలపరిమితి (రోస్టర్ సిస్టమ్) రిజర్వేషన్ దామాషా పద్ధతిని అవలంభించడం లేదని, ప్రభుత్వ జీఓ నంబరు 212 ప్రకారం ఎన్‌ఎంఆర్‌ల ఉద్యోగ క్రమబద్ధీకరణచేసి అసలు హక్కుకలిగిన వారిని ఉద్యోగ క్రమబద్ధీకరణ చేయలేదని, కాలపరిమితి ఎక్కువున్న ఉద్యోగులను విడిచిపెట్టి తక్కువ కాలపరిమితున్న ఎన్‌ఎంఆర్‌లను క్రమబద్ధీకరణ చేశారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి తమ సమస్యలపై వెంటనే స్పందించి న్యాయం చేయాలని వారు కోరారు.

తెలుగు భాష మాట్లాడే క్రైస్తవులంతా సమాజాభ్యుదయానికి కృషి చేయాలి

-తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్ పాస్టర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గోనె సాల్మన్‌రాజ్

చిక్కడపల్లి, అక్టోబరు 15 ప్రభాతవార్త: ప్రపంచంలోని వివిధ దేశాల్లో స్థిరపడ్డ తెలుగు భాష మాట్లాడే క్రైస్తవులంతా ఐక్యంగా ఉంటూ సమాజాభ్యుదయానికి తోడ్పాటును అందించాల్సిన అవసరం ఉందని తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్ పాస్టర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గోనె సాల్మన్‌రాజ్ పిలుపునిచ్చారు. ఇదే అంశంపై ఇటీవల థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లో జరిగిన గ్లోబల్ తెలుగు క్రిస్టియన్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచ తెలుగు క్రిస్టియన్ సమిట్ కార్యక్రమంలో ప్రస్తావించడం జరిగిందన్నారు. మంగళవారం ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లోని సంఘం కార్యాలయంలో వివరాలు వెల్లడించారు. ప్రపంచంలో ఎక్కడ తెలుగు క్రిస్టియన్ సామాజిక వర్గానికి చెందినవారున్నా వారంతా ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి చెందుతూ, సొంత ప్రాంతాన్ని విస్మరించకుండా సహకరిస్తూ ఐక్యంగా ముందుకు సాగాలన్నారు. అంతేకాకుండా ఆయాదేశాల్లో ఎటువంటి సమస్యలున్నా క్రైస్తవ సంఘాలకు సమాచారం అందిస్తే వెంటనే స్పందించి ప్రభుత్వాల

తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్ పాస్టర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గోనె సాల్మన్‌రాజ్‌ను సత్కరించిన దృశ్యం

దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి తమవంతు కృషిచేస్తామన్నారు. ఈ సందర్భంగా మెట్రోపాలిటన్ బిలీవర్స్ ఈస్టర్న్ చర్చ్ అధినేతగా బాధ్యతలను స్వీకరించిన హెచ్.హెచ్.మోరన్ మోర్ శామ్యూల్ థియోఫిలిస్‌ను కలుసుకోవడం సంతోషంగా ఉందని సాల్మన్‌రాజ్ అన్నారు. భారతదేశం నుంచి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, కేరళ, తమిళ నాడు రాష్ట్రాల నుంచి క్రైస్తవ ప్రతినిధులతో పాటు బిషప్‌లు, ముఖ్య నాయకులు బ్యాంకాక్‌లో జరిగిన సమిట్‌లో పాల్గొన్నారన్నారు.

ఆర్టీసిలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు : మంత్రి పొన్నం

రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేస్తున్న టిజెఎయు ప్రధాన కార్యదర్శి హనుమంతు మూదిరాజ్

చిక్కడపల్లి, అక్టోబరు 15 ప్రభాతవార్త: ఆర్టీసిలో గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని టిఎస్ఆర్‌టిసి తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి హనుమంతు మూదిరాజ్ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు విజ్ఞప్తి చేశారు. ఇందులో ప్రధానంగా 2013కు సంబంధించి బాండ్ డబ్బులకు సంబంధించి కొంత మందికి ఇంకా చెల్లించాల్సి ఉందని, వెంటనే చెల్లించి అందరికి న్యాయం చేయాలని కోరారు. ప్రభుత్వంలో ఆర్టీసిని విలీనం చేసే ప్రక్రియ ఇంకా జాప్యం జరుగుతోందని, ఎన్నికల ముందు మేనిఫెస్టోలో పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, తక్షణమే విలీన ప్రక్రియను పూర్తిచేసి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. అదే విధంగా యూనియన్‌ల పునరుద్ధరణ కీలకంగా మారిందని, గత ప్రభుత్వం యూనియన్‌లను రద్దు చేసి నిరంకుశంగా ప్రవర్తించిందని, కార్మికులకు, యాజమాన్యానికి మధ్యలో వారధిగా ఉండే యూనియన్‌లు లేకపోవడం వల్ల కార్మికులు తమ వ్యక్తిగత సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియక ఇబ్బంది పడుతున్నారని, యూనియన్‌లను వెంటనే పునరుద్ధరించాల్సిందిగా కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి వెంటనే పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

అణు పరీక్షల్లో అవనిలోనే భారతదేశంను అగ్రగామిగిగా నిలిపిన శాస్త్రవేత్త కలాం : టింకూరెడ్డి

బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్‌కోట్‌లో అబ్దుల్ కలాం జయంతి వేడుకలు జరుపుకుంటున్న కాంగ్రెస్ నేతలు.

నార్సింగి, అక్టోబర్ 15 ప్రభాతార్త :

అణు పరీక్షల్లో అవనిలోనే భారతదేశంను అగ్రగామిగా నిలిపిన శాస్త్రవేత్త అబ్దుల్ కలాం అని హైదర్‌కోట్ కాంగ్రెస్ నాయకుడు టింకూరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్‌కోట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ఉన్న అబ్దుల్ కలాం విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ రైతు కుటుంబంలో జన్మించి దేశం మెచ్చే శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా బాధ్యత నిర్వహించి అనేక మందికి ఆదర్శంగా నిలిచారన్నారు. పదవుల వలన చాలా మందికి పేరు వస్తుందని, కానీ కలాం వల్లనే ఆయా పదవులకు మంచి పేరు వచ్చిందన్నారు. కలాం ఎంతో నిరాడంబరంగా, నిజాయితీగా జీవించారన్నారు. కలాం ఎక్కడికెళ్లినా చిరునవ్వుతో ఉంటూ చిన్నారులతో మాట్లాడే వారన్నారు. గొప్పగొప్ప కలలు కనాలని, వాటి సాఫల్యతకు నిరంతరం కష్టపడాలని చెబుతుండే వారన్నారు. భావి కాలమంతా యువతదేనని, యువత నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంతోష్, నర్సింగ్‌రావ్ తదితరులు పాల్గొన్నారు.

అబ్దుల్‌కలామ్ యువతకు మార్గదర్శకాన్ని నిర్దేశించారు

చిక్కడపల్లి, అక్టోబరు 15 ప్రభాతవార్త: అబ్దుల్‌కలామ్ యువతకు మార్గదర్శకాన్ని నిర్దేశించారని శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి అన్నారు. మంగళవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధినేత మురళీమోహన్‌రాజ్ ఆధ్వర్యంలో డాక్టర్ ఏపిజె.అబ్దుల్ కలామ్ జయంతి వేడుకల సందర్భంగా కవిసమ్మేళనం, వివిధ రంగాలకు చెందిన వారికి పురస్కారాలను అందించే కార్యక్రమం జరిగింది. కలామ్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలన్నారు. పురస్కారాలను డాక్టర్ నల్లతీగశ్రీనివాసాచార్యులు, డాక్టర్ నాయకంటి నరసింహశర్మ, గజవెల్లి సత్యనారాయణ, డాక్టర్ ఎన్.విజయశ్రీ, బత్తిన నరసింహులు గౌడ్, వేమూరి అనంతరామకృష్ణ శర్మ, వేమూరి మంజుల,

-పురస్కారాలను ప్రదానం చేస్తున్న శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి

దొరికిన కుమారస్వామి, మాధురిలను సత్కరించారు. కార్యక్రమంలో వివి.మహేశ్వరరావు, ఎస్.రామచంద్ర రావు, బి.అరుణజ్యోతి, మురళీమోహన్‌రాజు, ప్రముఖ రచయిత్రి డాక్టర్ రాధాకుసుమ, వై.చంద్రశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మణికొండలో రోడ్లు, వీధి దీపాల సమస్య పరిష్కరించాలని వినతి

నార్సింగి, అక్టోబర్ 15 ప్రభాతవార్త : మణికొండ మున్సిపాలిటీ పరిధిలో అధ్వాన్నంగా తయారైన రోడ్లు, వీధి దీపాల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం రాష్ట్ర మున్సిపల్ డైరెక్టర్ అండ్ అడ్మినిస్ట్రేషన్ కమీషనర్ వి‌పి.గౌతమ్‌కు బిఆర్ఎస్ నాయకులు వినతిపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మణికొండ మున్సిపల్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ మాట్లాడుతూ ఇటీవల పరుసగా కురిసిన వర్షాల కారణంగా మున్సిపల్ పరిధిలోని నెక్‌నాంపూర్, పుప్పాలగూడ, నెమలీ నగర్, వెంకటేశ్వరకాలనీ, బాపూహిల్స్ కాలనీ, పంచవటి కాలనీలలో రోడ్లన్నీ ధ్వంసం అయ్యాయని, వాహనాల రాకపోకలకు తీవ్ర ఆటంకం కలుగుతుందని పేర్కొన్నారు. అలాగే వీధి దీపాల నిర్వాహణ అధ్వాన్నంగా తయారైందని, కొత్తగా అమర్చిన లైట్లు సైతం నాలుగైదు రోజుల్లోనే పాడైపోయి రాత్రులలో అంధకారం అలుముకుంటుందని వివరించారు. నాసిరకం పనుల కారణంగా వేసిన మూన్నాళ్లకే రోడ్లన్నీ పాడైపోతున్నాయన్నారు. మూన్నాళ్లకే పాడైపోయిన ఈ రోడ్లు, వీధి దీపాల పనులపై సమగ్ర విచారణ జరిపించాలని రాష్ట్ర కమీషనర్‌ను కోరామని వివరించారు. మా సమస్యలపై పలుమార్లు స్థానిక మణికొండ మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారానికి నోచుకోవడం లేదని, అందుకే రాష్ట్ర కమీషనర్‌ను కలిసి వివరించామని తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో బిఆర్ఎస్ నాయకులు కుంభగళ్ల ధన్‌రాజ్, అందె లక్ష్మణ్‌రావ్, ఉపేంద్రరెడ్డి, సంగం శ్రీకాంత్, కందాడ ప్రవీణ్ కుమార్, యాలాల కిరణ్, షేక్ అస్ఫాక్ అలీ, షేక్ ఆరిఫ్, బిన్ని, కీర్తిలతగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ డైరెక్టర్ గౌతమ్‌కు వినతిపత్రంను అందజేస్తున్న బిఆర్ఎస్ నాయకులు.

సంగీత ఆస్వాదనం మనోఉల్లాసం

గాయనీ గాయకులను సత్కరించిన దృశ్యం

చిక్కడపల్లి, అక్టోబరు 15 ప్రభాతవార్త: సంగీతాన్ని ఆలపించడం లేదా ఆస్వాధించడం మనోఉల్లాసాన్ని కలిగిస్తుందని ప్రముఖ పాత్రికేయులు, హాస్యావధాని శంకరనారాయణ అన్నారు. డిస్కో, డిజే పాటల హోరు, శారీరక వ్యాయామాల కలిగిస్తే, శాస్త్రీయ, లలిత గీతాలు మానసిక ఆరోగ్యం కోసం దోహదపడుతాయన్నారు. మంగళవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో ప్రముఖ సాంస్కృతిక సంస్థ కళాధరి నిర్వహణలో అలనాటి ఆణిముత్యాలు పేరుతో 'ఘంటసాల, సుశీల, జానకి, భానుమతి తదితరులు నాటి సినిమాలలో పాడిన పాటలను గాయనీ గాయకులు సిఎస్.రావు, విఎ.లక్ష్మి, కనకవ్వు, కృష్ణ, ప్రభాకర్, మోహన్,శకుంతల తదితరులు మధురంగా ఆలపించారు. మోహన్ రావు సీనియర్ సిటిజన్ అయినా కూడా మనస్సు పరిమళించేనేతో పాటు యాభై ఏళ్ళ క్రితం ఘంటసాల పాడిన పాట 'చల్లని వెన్నెలలో' గొంతులో జీర ఏమాత్రం లేకుండా హాయిగా పడారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో సంస్థ పక్షాన శంకర నారాయణతో పాటు ప్రముఖ గాయకుడు వైఆర్.శాస్త్రిలను మోహన్‌రావు సత్కరించి ప్రసంగించారు. శాస్త్రి తనకు సంగీతం నేర్పిన గురువు కాగా శంకరనారాయణ జర్నలిస్ట్‌గా పేరుపొందిన హాస్యావధానం ప్రత్యేకత ప్రక్రియను ప్రచారంలోకి తెచ్చారన్నారు. సినీ జర్నలిస్ట్ ఎస్.వీ.రామారావు సభను నిర్వహించగా మోహన్‌రావును ఆయన అభిమాని రఘు సత్కరించారు.

దేవాలయాలపై దాడి చేసేది పిచ్చోళ్లుగా పోలీసులు ముద్రవేస్తున్నారు

కంటోన్మెంట్, అక్టోబర్ 15 ప్రభాతవార్త:

హిందు దేవాలయాలే లక్ష్యంగా దాడులు చేసే దుండగులపై పిచ్చోళ్లుగా ముద్ర వేయడం పోలీ సులకు ఆనవాయితీగా మారిందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. పోలీసుల తీరుతో రాష్ట్ర ప్రజలకు పోలీసు వ్యవస్థపైనే నమ్మకం లేకుండా పోతోం దని విమర్శించారు. మోండా డివిజన్‌లో ధ్వంసమైన ముత్యాలమ్మ ఆలయాన్ని బండి సంజయ్ సోమవారం రాత్రి సందర్శించారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ జి.మనోహర్‌రెడ్డి, ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్ ఇతర నేతలతో కలిసి విగ్రహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విగ్రహాలను ధ్వంసం చేసిన దుండగాలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. గుడులపై దుండగులు దాడులు చేయడం దుర్మార్గం, దేవి నవరాత్రుల సంధర్భంగా ఘనంగా పూజలు నిర్వహించిన అమ్మవారి ఆలయంపై దాడి సిగ్గుచేటన్నారు.

అబ్దుల్ కలాంను యువత ఆదర్శంగా తీసుకోవాలి

అత్తాపూర్ అక్టోబరు15,ప్రభాతవార్త : మాజీ రాష్ట్రపతి ఏపిజే అబ్దుల్ కలాంను యువత ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగు జాడల్లో నడవాలని రాజేంద్రనగర్ సర్కిల్ నవ యువ యూత్ క్లబ్ అధ్యక్షుడు ఏర్వ కుమారస్వామి పేర్కొన్నారు.మంగళవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శ్రీరామ్ నగర్ బుద్వేల్ చౌరస్తాలో అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు ఏర్వ కుమారస్వామి,ఉపాధ్యక్షుడు రమేష్ రెడ్డి మాట్లాడుతూ...గర్వించదగ్గ గొప్ప మేధావి,క్షిపణి పితామహుడు, భావితరాలకు మార్గదర్శి భారతరత్న ఏపిజే అబ్దుల్ కలాం స్ఫూర్తి దేశానికే ఆదర్శమన్నారు.ఈ సందర్భంగా సహాయ కార్యదర్శి కొంపల్లి జగదీష్,సాంస్కృతిక కార్యదర్శి గొంత్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ...అబుల్ కలాం జీవితం ప్రతి విద్యార్థికి స్ఫూర్తిని స్తుందని తన జీవితంలో పట్టుదల కృషి ఉంటే విజయాలు సాధించడం కష్టం కాదని నిరూపించారన్నారు.ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి జగదీష్,స్థానికులు చిరంజీవి గౌడ్,కిషోర్, అనిల్,రవి,తదితరులు పాల్గొన్నారు.

పిఎల్ఎఫ్ నేవీ రాడార్ భూమి పూజలో మండల నాయకులు

చౌడపూర్ అక్టోబరు15,ప్రభాతవార్త : పరిగి నియోజకవర్గంలోని దామగుండంలో ఏర్పాటు చేస్తున్న పిఎల్ఎఫ్ స్టేషన్ నేవీ రాడార్ శంకుస్థాపన కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అశోక్ కుమార్ ఆధ్వర్యంలో పలువురు ముఖ్యనాయకులు తరలివెళ్లారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పరిగి నియోజకవర్గంలో నేవీ రాడార్ ఏర్పాటు చేయడం ,దేశ రక్షణలో భాగంగా వికారాబాద్ జిల్లా కేంద్రంగా నెవి రక్షణ రంగానికి సేవలందించడం పరిగి ప్రాంతానికే గొ

టిపిసిసి అధ్యక్షులు, మంత్రులను కలిసిన కాంగ్రెస్ నేతలు

సిద్దిపేట పెండింగ్ పనులపై టిపిసిసి అధ్యక్షుడు, మంత్రులకు విన్నపం

సిద్దిపేట రూరల్, అక్టోబరు 15, ప్రభాతవార్త : హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో మంగళవారం నిర్వహించిన మెదక్ ఉమ్మడి పార్లమెంటు సమీక్షా సమావేశం సందర్భంగా టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్‌తోపాటు ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌లను టిపిసిసి సభ్యులు, సీనియర్ నాయకులు దరిపల్లి చంద్ర మర్యాదపూర్వకంగా కలిశారు. సిద్దిపేట నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పనులను వివరించినట్లు దరిపల్లి చంద్రం తెలిపారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల అభివృద్ధి మాదిరిగానే సిద్దిపేట నియోజకవర్గంలో అభివృద్ధి జరుగుతుందని టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్, మంత్రులు దామోదర రాజనరసింహ, పొన్నం ప్రభాకర్‌గౌడ్‌లు తెలిపినట్లు ఆయన వివరించారు.

ఐనాపూర్‌లో వ్యవసాయ మార్కెట్ భూమిని కాపాడాలి

తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

కొమురవెల్లి, అక్టోబరు 15, ప్రభాతవార్త : మండల పరిధిలోని ఐనాపూర్‌లో వ్యవసాయ మార్కెట్‌కు కేటాయించిన భూమిని కాపాడి హద్దు రాళ్లను ఏర్పాటు చేయాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. సర్వేనంబరు 60,61లోని మొత్తం భూమిని శివాలయ భూమిని వ్యవసాయ మార్కెట్‌కు కేటాయించాలని సీపీఎం నాయకులు తేలు ఇస్తారి అన్నారు. భూమి కబ్జాకాకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. భూమి సర్వే చేయించి చుట్టూ ఫినిసింగ్ చేయించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పుల్లంపల్లి సాయిలు, సున్నంన యాదగిరి, సుక్క ఎల్లయ్య, పాశం చంద్రయ్య, ఎండి. గోరేమియా,తేలు కనకయ్య,అల్దా స్వామి, దండు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కెసిఆర్‌ను నమ్మి ఓటు వేస్తే ప్రజలను నట్టేట ముంచారు

మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్

గజ్వేల్, అక్టోబరు 15 (ప్రభాతవార్త): గజ్వేల్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిచి, రెండుసార్లు ముఖ్యమంత్రిగా ఉండి గజ్వేల్ నియోజకవర్గానికి మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు కనబడటంలేదని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్ ఆరోపించారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలోని స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కెసిఆర్ మాయమాటలు నమ్మి మూడోసారి అధికారం ఇస్తే పది మాసాలైనా నియోజకవర్గంలో పర్యటించలేదన్నారు. నియోజకవర్గ ప్రజల సమస్యలను గాలికి వదిలేశారని ఎద్దేవ చేశారు. కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ లబ్ధిదారులకు చెక్కులు అందించాలని పోరాటం చేస్తే స్పందించి చెక్కులు అందించారని, ఇదేనా మీ పరిపాలన అని సూటిగా ప్రశ్నించారు. కోట్ల రూపాయల నిధులు నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడ్డారని గ్లోబల్ ప్రచారం తప్ప ఎక్కడ అభివృద్ధి జరిగిందో చూపించాలన్నారు. నియోజకవర్గంలో అసంపూర్తి అభివృద్ధి పనులు జరిగాయని, గజ్వేల్‌లో కనీసం బస్టాండ్ సైతం పూర్తిగా నిర్మించలేదన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం కొరకు ఉన్న బస్టాండ్‌ను గజ్వేల్ శివారులో నిర్మించారని, అక్కడ ప్రయాణీకులు లేక నిరుపయోగంగా మారిందన్నారు. ఇప్పటికైనా నియోజకవర్గ సమస్యలపై మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు దృష్టి సారించాలన్నారు. అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనులను వెంటనే చేయాలని డిమాండ్ చేశారు.

రైతులను నిలువు దోపిడీ చేస్తున్న దళారులు

బిఎస్‌పి నియోజకవర్గ ఇన్‌చార్జి రవీందర్‌గౌడ్

మాట్లాడుతున్న రవీందర్‌గౌడ్

హుస్నాబాద్ టౌన్, అక్టోబరు 15, ప్రభాతవార్త : రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారులు నిలువు దోపిడి చేస్తున్నారని బిఎస్‌పి నియోజకవర్గ ఇంచార్జీ పచ్చిమట్ల రవిందర్‌గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం హుస్నాబాద్, అక్కన్నపేట మండలాల లైసెన్స్, ట్రేడర్స్‌తో పాటు మరికొంత మంది షావుకార్ల తీరుపై వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యదర్శికి ఫిర్యాదు చేసినట్లు సూచించారు.నిబందనల ప్రకారం రైతులు పండించిన ధాన్యాన్ని లైసెన్స్ ట్రేడర్స్ మార్కెట్ యార్డులో కొనుగోలు చేయాల్సి ఉండగా నిబందనలకు విరుద్దంగా వివిధ మిల్లులు,ప్రయివేట్ వ్యాపార సంస్థలు ఏర్పాటు చేసికుని బహీరంగంగా కొనుగోల్లు చేస్తూ వేబ్రిడ్జ్‌లో తూకాలను తారుమారు చేస్తూ రైతులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు.ఈ విషయంపై విచారణ జరిపి బాద్యులపై కఠిన చర్యలు తీసుకుని నష్టపోతున్న రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న

చిరు వ్యాపార కేంద్రాలు తొలగింపు

హుస్నాబాద్ రూరల్, అక్టోబరు 15, ప్రభాతవార్త : పట్టణ శివారులోని సబ్‌స్టేషన్ సమీపంలో కరీంనగర్ టూ హుస్నాబాద్ ప్రధాన రహదారికి ఇరువైపులా కొంత మంది చిరు వ్యాపార కేంద్రాలను ఏర్పాటు చేసుకుని అందులో అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని హుస్నాబాద్ పోలీసులకు నమ్మదగిన సమాచారం అందగా ఈ విషయంపై విచారణ చేసిన హుస్నాబాద్ పోలీసులు ఎసిపి వాసాల సతీష్‌కు జరుగుతున్న కార్యక్రమాలపై సమాచారం అందించారు.ఈ విషయంపై వెంటనే స్పందించిన ఎసిపి సతీష్,స్థానిక సీఐ కోండ్ర శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్‌గౌడ్ అధికారులతో కలసి అక్కడకు చేరుకుని చిరు వ్యాపార సంస్థలను తొలగించారు.చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్న వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు.మరోసారి ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఎస్ఐ తోట మహేష్ సిబ్బంది పాల్గొన్నారు.

వ్యాపార కేంద్రాలను తొలగిస్తున్న అధికారులు

పల్లెల్లో ఏరులైపారుతున్న మద్యం

-గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్టుషాపులు.. పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు

గజ్వేల్, అక్టోబరు 15 (ప్రభాతవార్త):
ప్రభుత్వమేమో బెల్టుషాపులు రద్దు చేయాలని, గ్రామాల్లో మద్యం విక్రయించవద్దని ఆదేశాలు ఉన్నప్పటికీ గజ్వేల్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఎక్సైజ్ అధికారులు తూతూ మంత్రంగా బెల్టుషాపులపై కేసులు నమోదు చేస్తున్నారు. గత వారం రోజుల నుండి బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా మద్యం బెల్టుషాపులతో మూడు పువ్వులు ఆరు కాయలుగా వ్యాపారం సాగింది. మద్యం ప్రియులు ఉదయం 6 గంటల నుండే మద్యం సేవించడం మొదలుపెట్టారు. ఎక్కడ పడితే అక్కడ తాగుతూ తూలుతూ కనిపించారు. కొన్ని కుటుంబాలలో పండుగ పూట సైతం మద్యం సేవించి ఇంట్లో గొడవలు పడ్డారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో సైతం ఒక్కో గ్రామంలో నాలుగైదు బెల్టుషాపులు నడిపించారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో సైతం గ్రామాల్లో బెల్టుషాపులు కొనసాగుతున్నాయని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

గతంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు హయాంలో బెల్టుషాపులను విచ్చలవిడిగా నడిపించడంతో ఆయన అధికారానికి పతనం ఇదీ ఒక కారణమే అంటూ మహిళలు వాపోతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు గ్రామాల్లో బెల్టుషాపులు తీసేస్తామని ప్రచారం చేసి ఎన్నికలలో అధికారం చేజిక్కించుకున్నారని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బహిరంగంగా బెల్టుషాపులను రద్దు చేస్తూ మాట ఇచ్చారని, నియోజకవర్గంలో అధికారులు మాత్రం బెల్టుషాపులను చూసీచూడనట్లుగా వ్యవహరిస్తూ ఎవరైనా సమాచారం అందిస్తేనే వాటిపై రైడ్ చేసి నామమాత్రపు కేసులు పెడుతున్నారని ప్రజలు వాపోతున్నారు.

గత ప్రభుత్వం మద్యాన్ని ప్రోత్సహించడం వల్ల ప్రజలు అసహ్యించుకొని ప్రభుత్వాన్ని గద్దె దింపారని, మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం అలాగే చేయడం వల్ల కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తీవ్రంగా అసహనం వ్యక్తం చేస్తున్నారు. గజ్వేల్ మండలంలోని పలు గ్రామాల్లో కిరాణ షాపుల మాదిరిగానే బెల్టుషాపులు ఉన్నాయని, ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు బెల్టుషాపులపై దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కోటిపల్లి, అక్టోబరు 15 ప్రభాతవార్త :మండల పరిధిలోని మోత్కుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001,2002, బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి విద్యార్థులు మంగళవారం బిరేల్లి సంగయ్య ఫామ్‌హౌస్ ఆవరణలో ఏర్పాటు చేసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా2001,2002,లో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు వారి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.విద్యార్థులు ఒకరిని ఒకరు కలుసుకొని వారి కుటుంబాల పరిస్థితులను, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ పాఠశాలలో విద్యను అభ్యసించిన రోజుల్లో గత స్మృతులను నెమరు చేసుకున్నారు. ఇన్ని సంవత్సరాల తరువాత ఆనాటి స్నేహితులను కలుసుకోవడం వారి అనందానికి అవధులు లేవు,పాఠశాల స్థాయి విద్యను అభ్యసించిన రోజుల్లో ఎంతో విలువైన రోజులని ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు తమ మనోభావాలను వ్యక్త పరిచారు. విద్యార్థి దశలో మరుపు రాని జ్ఞాపకాలను నెమరు వేసుకొనే ఆత్మీయ సమ్మేళనం ఎన్నటికి మరవ లేమన్నారు. విద్యార్థులు ఎవరైనా ఆనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులతో సతమత మవుతుంటే వారికి అందరూ కలిసికట్టుగా ఆర్థిక సాయం అందిస్తామన్నారు. అలానే పాఠశాల విద్య అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు. 22 సంవత్సరాలు తరువాత ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకోవడం చాలా సంతోష కరంగా ఉందని వారు పేర్కొన్నారు. సీఎచ్, అశోక్, యండి,ముస్తాక్, యం, నర్సిములు, కె,నరేందర్‌రెడ్డి, కె, నర్సి ములు, సత్తిరెడ్డి, రాజునాయక్, కరీంపూర్ శ్రీను, నజీర్, బార్వాద్ శ్రీను, సల్లాఫొద్దిన్, సూడె మాల్‌రెడ్డి, ఈడ్డి నరేందర్‌గౌడ్, అల్లిపూరం నర్సిములు స్వరూప, లావణ్య, నాగలక్ష్మి, చంద్ర కళ, సలిమాబేగం, పిర్దోజబేగం, దేవకమ్మ, గంగమ్మ, పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు అబ్దుల్ కలాం

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి

షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 15) : డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం దేశానికే ఆదర్శప్రాయుడని, యువత ఆయన అడుగుజాడల్లో నడవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వివేకానంద విద్యా సంస్థల కరస్పాండెంట్ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి అన్నారు. మంగళవారం డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా పట్టణంలోని వివేకానంద డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన హాజరై అబ్దుల్ కలాం చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్రవేత్తగా, క్షిపణి పితామహుడిగా, రాష్ట్రపతిగా దేశానికి ఆయన ఎంతో సేవచేశారని కొనియాడారు. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం భారతదేశాన్ని బలమైన అనుశక్తి గల దేశంగా తీర్చిదిద్దారని అన్నారు. సాధారణ కుటుం బంలో జన్మించి, అత్యున్నత స్థానాలకు ఎదిగిన ఆయన నిరాడంబరంగానే జీవితం కొనసాగించారని తెలిపారు. ఉన్నత లక్ష్యాలను చేరుకోవడానికి పేదరికం అడ్డురాదని చెప్పడానికి డాక్టర్ అబ్దుల్ కలాం ఒక ఉదాహరణ అని, విద్యార్థులపై, యువతపై కలాంకు అపారమైన నమ్మకం ఉండేదని, ఆమహనీయుడిని స్ఫూర్తిగాతీసుకోవాలని సూచించారు. కళాశాల ఉపాధ్యా యులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

ఘనంగా అబ్దుల్ కలాం జయంతి

ఘట్‌కేసర్ రూరల్, అక్టోబరు 15,ప్రభాత వార్త: భారత క్షిపణి విపణిని ప్రపంచానికి చాటిన మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా ఎపిజే అబ్దుల్ కలాంయని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి అన్నారు. స్వర్గీయ రాష్ట్రపతి అబ్దుల్ కలాం 11 వ జయంతి వేడుకలు అవుశాపూర్‌లో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బీజేపీ నేతలు అవుశాపూర్‌లోని విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అబ్దుల్ కలాం దేశానికి అందించిన సేవలను స్మరించారు. తమిళనాడు రామేశ్వరం వంటి మారుమూల ప్రాంతంలోని అతి పేద కుటుంబంలో జన్మించిన వ్యక్తి తన అసమాన ప్రతిభ ద్వారా అటు విజ్ఞానిక రంగంతో పాటు దేశ ప్రథమ పౌరుడిగా అత్యున్నత స్థానాలకు చేరుకున్న ఆయన ప్రస్థానం నేటియువతకు ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ నాయకుడు ఏనుగు మశ్చేందర్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకుడు కంచర్ల వెంకట్‌రెడ్డి, పి. సాయిలు తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలల నిరవధిక బంద్‌కు ఎస్ఎఫ్ఐ మద్దతు

షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 15) : తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ డిమాండ్ చేశారు. మంగళవారం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన పేర్కొంటూ రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు రాకపోవడంతో ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు విద్యార్థు లకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, పై చదువులు చదువుకోలేక విద్యాం స్థలు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నెలకొందని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కూడా ఇదే పరిస్థితి నెలకొందని, అధికారంలోకి వస్తే ఒకేసారి అన్ని బిల్లులు చెల్లిస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పుడు విద్యా ర్థులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. గత మూడు సంవత్సరాలుగా ఫీజు బకాయిలు విడుదల కాకపోవడంతో ప్రైవేటు డిగ్రీ కళా శాలల యాజ మాన్యాలు వారి సిబ్బందికి జీతాలు చెల్లించడంలో, కళాశాల భవనాలకు అద్దెలు చెల్లించడంలో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకొని ప్రైవేటు కళాశాలల యాజ మాన్యాలతో చర్చించి సమస్యను పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని, స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

చెత్త బుట్టల్లో చెత్తను వేసి వాహనాలకు అందించాలి

మేడ్చల్, అక్టోబరు 15, ప్రభాతవార్త : చెత్తను చెత్త బుట్టల్లో వేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని గుండ్లపోచంపల్లి మున్సిపల్ చైర్మన్ లక్ష్మి శ్రీనివాస్‌రెడ్డి కోరారు. గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని కండ్లకోయలో కౌన్సిలర్ హంసరాణి కృష్ణగౌడ్‌తో కలిసి మున్సిపల్ చైర్మన్ చెత్తబుట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరి సరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, అందుకు చెత్తను ఆరు బయట వేయకుండా చెత్త బుట్టల్లో వేయాలని సూచించారు. ఇంటిలోనే తడి, పొడి చెత్తను వేరు వేరుగా చేసివాహనాలకు అందించాలని తెలిపారు. పరిసరాలు పరిశుభ్రతతోనే రోగాలు దరి చేరవని, పతి ఒక్కరు పరిశుభ్రత పాటించాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ స్వామి, వైస్ చైర్మన్ ప్రభాకర్, గుండ్లపోచంపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు కృష్ణాగౌడ్, అర్జున్ బాబు పాల్గొన్నారు.

వేతనాలు పెంచాలి, పెండింగ్ డబ్బులు చెల్లించాలి

మేడ్చల్, అక్టోబరు 15, ప్రభాతవార్త ఃతమ కష్టాన్ని గుర్తించి వేతనాలు పెంచాలని, పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని మద్యాహ్న భోజన కార్మికులు డిమాండ్ చేశారు. మేడ్చల్ ఎంఈఓ కార్యాలయం ఎదుట మద్యాహ్న భోజన కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కార్మికులు మాట్లాడుతూ పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం తమకు ఏమి చేయలేదని, కనీసం కాంగ్రెస్ ప్రభుత్వమైనా వస్తే తమ బతుకులు బాగు పడతాయని అనుకుంటే సీఎం రేవంత్‌రెడ్డి తమకష్టాలను పట్టించు కోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పది వేల జీతం అందిస్తామని చెప్పి పట్టించుకోకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. గుడ్ల రేటు పెరిగినా తామె భరించుకుని పిల్లలకు వండి భోజనాన్ని అందిస్తున్నామని చెప్పారు. సక్రమంగా డబ్బులు రాకపోవడంతో సొమ్ములు కుదువ పెట్టి విద్యార్థులకు భోజనం వండి పెడుతున్నామని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తమకు పది వేల జీతం అందించాలని, పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. మద్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకురాలు ప్రేమలత, కార్మికులు పాల్గొన్నారు.

లక్షల్లో ముంచేసిన రాజస్థాన్ వ్యాపారి

నవాబుపేట అక్టోబరు 15 ప్రభాతవార్త :నమ్మినానబోస్తే పుచ్చిబుర్రలైన చందంగా లక్షల్లో రూపాయల కుచ్చిటోపి పెట్టిన సంఘటన అలస్యంగా వెలుగు చూసింది. మండల కేంద్రంలోరాజస్థాన్‌కు చెందిన రామ్ అనే వ్యక్తి హనుమాన్ కిరాణ దుకాణం ఏర్పాటు చేసి కొన్ని సంవత్సరాలు నమ్మకంగా నడిపారు. దీంతో స్థానికులు, పరిసర గ్రామాల ప్రజలు పూర్తిగా నమ్మారు. ఈ నేపథ్యంలో వ్యాపారం ఎరిట పలువురి వద్ద లక్షల్లో అప్పులు చేసి రాతికి రాతి బిచాన ఎత్తేవేయడంతో బారి మొత్తం అప్పు ఇచ్చిన వారు కంగుతిన్నారు. ఆచూకీ కోసం యత్నించారు. అయినా ఆచూకీ లభించడంక పోవడంతో బిక్కమొఖం వేశారు. ఏం చేయాలో తెలియని దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. దాదాపు 40 లక్షల రూపాయల వరకు అప్పులు ఎగ్గొట్టినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా రాజస్థాన్‌కు చెందిన వారు కోళ్ళలుగా ఇక్కడ వ్యాపారాలు ఏర్పాటు చేయడంతో సహితం స్థానికులకు ఇబ్బందిగా మారిందని అనిన్న రకాల వ్యాపారాలు ఏర్పాటు చేవయడంతో ఇక్కడి వారికీ ఇబ్బందిగా మారిందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు. అదేకాకుండా బంగారంపై అప్పు ఇచ్చే వడ్డి వ్యాపారులు కూడా ఉన్నారని ఈ ఘటనతో బంగారం తాకట్టు పెట్టిన వారు ఆందోళన చెందు తున్నారు. వారి అసలు చిరునామాలు సేకరించాలని గడువు విధించి తాకట్టు పెట్టిన బంగారాన్ని విడిపించే విధంగాపోలీసులు చర్యలు తీసు కోవాలని పలువురు కోరుతున్నారు.

పేదలకు తనవంతు సహాయం అందజేస్తా

మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారాయన్‌రెడ్డి

పెద్దేముల్, అక్టోబరు 15, ప్రభాతవార్త: నిరుపేదలకు తనవంతు సహాయం అందజేయడానికి కృషిచేస్తానని కోటపల్లి మార్కెట్ కమిటి వైస్‌చైర్మెన్ ఎస్.నారాయన్‌రెడ్డి అన్నారు. పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామానికి చెందిన చాకలి వెంకటమ్మ మృతిచెందడంతో మంగళవారం బాధిత కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎస్.నారాయన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి వ్యక్తి తాను సంపా దించిన దానిలో పేదలకు కొంతనైన సహాయం అందించాలని అన్నారు. నిరుపేదలకు చేసిన సహాయంలో ఉన్న తృప్తి మరేందులోలేదని అన్నారు. నిరుపేదల కష్టసుఖాలలో వారికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ యంపిటిసి యాలటి శ్రీనివాస్, కాంగ్రెస్‌పార్టీ గ్రామకమిటి అధ్యక్షుడు మైపూస్, నాయకులు ద్యావరి శివారెడ్డి, తాడి అంజిలయ్య, హకీంప్యాట దస్థప్ప, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీని సద్వినియోగం చేసుకోవాలి

జిల్లెడు చౌదరిగూడ, అక్టోబరు 15,(ప్రభాతవార్త): గ్రామంలోని ప్రజలు, రైతులు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని టెక్నికల్ అసిస్టేంట్ లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని చేగిరెడ్డి ఘనాపూర్ గ్రామంలో 2025, 2026 సంవత్సరానికి సంబందించిన ప్రణాళికలపై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టాల్సిన పనులను గుర్తిం చారు. గ్రామం లోని రైతుల పొలాలకు వెళ్లి చేయాల్సిన పనులను ఆన్‌లైన్ చేశారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఉపాధి కూలీలతో పనులు చేయించ నున్నట్లు ఆయన తెలిపారు. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పెర్కొన్నారు. ఫీల్డ్ అసిస్టేంట్ హన్మంత్‌రెడ్డిపాల్గొన్నారు.

మైనంపల్లిని శాలువాతో సన్మానిస్తున్న నాయిని యాదగిరి

మైనంపల్లిని కలిసిన పిసిసి కార్యదర్శులు

గజ్వేల్ టౌన్, అక్టోబరు 15 (ప్రభాతవార్త): మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావును మంగళవారం పిసిసి రాష్ట్ర కార్యదర్శులు నాయిని యాదగిరి, బి.గోపాలరావులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. వారివెంట గజ్వేల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, గజ్వేల్ మున్సిపల్ సేవాదళ్ అధ్యక్షుడు క్యాసారం బాబా తదితరులు ఉన్నారు.

కోత కాలం వచ్చినా..రైతు భరోసా ఇవ్వరా...!?

మాజీ ఎమ్మెల్యే పొడితల సతీష్‌కుమార్

హుస్నాబాద్ రూరల్, అక్టోబరు 15, ప్రభాతవార్త : బిఆర్ఎస్ ప్రభత్వ హయాంలో రైతులకు పెట్టుబడి సహాయంగా ఇచ్చిన రైతు బంధు పథకం పేరు మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాను కోత కాలం వచ్చినా ఇవ్వరా అని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే పొడితల సతీష్‌కుమార్ ప్రశ్నించారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజల ఓట్లు దన్నుకునేందుకు కాంగ్రెస్ అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని గుర్తుచేశారు.ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా కింద పంట పెట్టుబడి సహాయానికి ఎకరాకు 7500 ఇస్తామని చెప్పి పంట కోతకు వచ్చినా ఇవ్వకపోగా అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే 2లక్షల రుణమాఫీ చేయకపోవడం సిగ్గుచేటన్నారు.ఇవి పక్కన పెడితే రైతుల పంట ఇదివరకే కోతకు వచ్చిందని ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం పట్ల ప్రభుత్వ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు పెట్టుబడి సహాయం అందజేయడంతో పాటు ఇచ్చిన హామీ మేరకు 2లక్షల రుణమాఫీతో పాటు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రైతులకు బోనస్ ప్రకటించాలని డిమాండ్ చేశారు.అంతే కాకుండా గత కొద్ది రోజుల క్రితం కురిసిన వర్షాలకు పంట నష్ట పోయిన ప్రతీ రైతుకు ఎకరాకు రూ 10వేల నష్ట పరిహారం అందించాలన్నారు.లేని పక్షంలో రైతులతో కలసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా గ్రామాలకు వస్తున్న కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు రైతులు అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.

కార్మికుడి అంత్యక్రియలకు హరీష్‌రావు ఆర్థిక సహాయం

చిన్నకోడూరు, అక్టోబరు 15, ప్రభాతవార్త : మండల పరిధిలోని మాచాపూర్ గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు సుంచు రవి(49) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. మృతునికి భార్య యాదమ్మతో పాటు ఇద్దరూ కూతుర్లు ఉన్నారు.ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు భవన నిర్మాణ కార్మికుని అంత్యక్రియల నిమిత్తం రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు ఏలేటి రాజారెడ్డి, సుంచు ఎల్లయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

కొమురవెల్లి, అక్టోబరు 15, ప్రభాతవార్త : మండల పరిధిలోని ఐనాపూర్‌లో నరేందర్ కబ్బాడీ ప్లేయర్ ఇటీవల జాండీస్‌తో మృతి చెందడంతో బాధిత కుటుంబీకులను బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్‌రెడ్డి మంగళవారం పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. బాధిత కుటుంబాలకు బిఆర్ఎస్ ఫౌండ

విద్యార్థులకు పతకాలు అందచేస్తున్న ఎంపిడిఓ రాజశేఖర్

10లో ప్రతిభ చాటిన విద్యార్థులకు సిల్వర్ పతకాలు

-వచ్చే విద్యాసంవత్సరంలో బంగారు పతకాలు ఇస్తామని ప్రకటన

న్యాల్‌కల్, అక్టోబరు 15, ప్రభాతవార్త: 10వ తరగతి వార్షిక పరీక్షల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు తన తండ్రి జ్ఞాపకార్థం ఎస్ఎ ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు పి.శ్రీనివాస్ సిల్వర్ పతకాలు అందచేశారు. మంగళవారం మిర్జాపూర్(బి) గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 2023-24 విద్యా సంవస్తరంలో పాఠశాల టాపర్లుగా నిలిచిన బి.మహేశ్వరి(9.7 జిపిఎ) సి.భానుప్రసాద్(9.7 జిపిఎ), యు.భవాని(9.5 జిపిఎ), ఎం.ప్రతిభ(9.5 జిపిఎ)లకు ఎంపిడిఓ రాజశేఖర్ కవలాస్ శాలువాలతో సత్కరించి సిల్వర్ పతకాలను అందచేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ 2024-25 విద్యా సంవత్సరంలో టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు 10 గ్రాములు, 5గ్రాముల బంగారు పతకాలను అందచేయనున్నట్లు ప్రకటించారు. విద్యార్థులకు పతకాలు అందిస్తూ ప్రోత్సాహిస్తున్న ఉపాధ్యాయులు శ్రీనివాస్‌కు ప్రధానోపాధ్యాయులు రాజ్‌కుమార్, ఎంపిడిఓ రాజశేఖర్ కవలాస్, ఉపాధ్యాయులు అభినందించారు.

స్కాలర్‌షిప్ బకాయిలు చెల్లించాలి

-పట్టణంలో డిగ్రీ విద్యార్థుల ర్యాలీ, రాస్తారోకో

జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహిస్తున్న విద్యార్థులు

జహీరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త: రాష్ట్రంలోని ప్రైవేటు పీజి, డిగ్రీ కళాశాలలకు రాష్ట్ర ప్రభుత్వం బకాయిపడ్డ స్కాలర్‌షిప్‌లను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం విద్యార్థులు భారీ ర్యాలీ, రాస్తారోకో నిర్వహించారు. ప్రైవేటు డిగ్రీ, పీజి కళాశాలల సంఘం ఆదేశాల మేరకు మంగళవారం పట్టణంలోని ప్రైవేటు కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో కళాశాలలను మూసివేసి పెద్దఎత్తున విద్యార్థులతో కలసి జాతీయ రహదారిపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జాగృతి కళాశాల చైర్మన్ వెంకరామిరెడ్డి, వశిష్ట డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సిద్దారెడ్డి మాట్లాడుతూ మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం ఫీజు బకాయిలు చెల్లించకపోవడం డంతో ఆర్థిక ఇబ్బందులకు(అధ్యాపకులకు జీతాలు, భవనం అద్దెలు) గురికావాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఫీజు బకాయిలను వెంటనే చెల్లించాలని వారు వినతి చేశారు. కార్యక్రమంలో ఆచార్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతల హరికుమార్, అధ్యాపకులు, వశిష్ట కళాశాల డైరెక్టర్ అమర్నాథ్, విద్యార్థులు పాల్గొన్నారు.

ముమ్మరంగా బిజెపి సభ్యత్వ నమోదు

సభ్యత్వ నమోదులో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్

రామాయంపేట, అక్టోబరు 15, ప్రభాతవార్త : పట్టణంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వం ముమ్మరంగా కొనసాగుతుంది.మంగళవారం స్థానిక ఎంపీపీ కార్యాలయం ముందు ఆ పార్టీ నాయకులు టెంట్ వేసుకొని సభ్యత్వం నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ఇంచార్జి మురళీధర్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ శ్రీనివాస్, ఓబిసి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ చింతల శేఖర్, రాష్ట్ర నాయకులు వెలుముల సిద్దరాములు, పట్టణ అధ్యక్షుడు భానుచందర్, పట్టణ కార్యదర్శి శీలం అవినాష్‌రెడ్డి, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడు నాగరాజు, సీనియర్ నాయకులు దామోదర్, లావణ్య, శంకర్‌గౌడ్, సందీప్, నితిన్, కనకరాజు, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి పూజా సామాగ్రి బహూకరణ

పోచమ్మ ఆలయానికి బహూకరించిన ఆలారం, హారతి పూజా సామాగ్రి

మనూర్, అక్టోబరు 15, ప్రభాతవార్త: మండల పరిధిలోని బోరంచ గ్రామంలో కొలువున్న శ్రీనల్లపోచమ్మ ఆలయానికి న్యాల్‌కల్ మండలంలోని వడ్డి గ్రామానికి చెందిన మడుపతి సంగయ్యస్వామి మంగళవారం పూజా సామాగ్రి పరికరాలను అందచేశారు.మడుపతి సంగయ్యస్వామి ఆలయానికి అలారం అమ్మవారికి హారతులు, పూజా పాత్రలు అందచేశారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా సంగయ్యస్వామి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకులు సంగయ్యస్వామికి ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందచేశారు.

ఎబివిపి ఆధ్వర్యంలో రాస్తారోకో

నర్సాపూర్, అక్టోబరు 15, ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు డిగ్రీ పిజీ కళాశాలల మేనేజ్‌మెంట్, ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కళాశాలల రాష్ట్ర స్థాయిలో నిరవధిక బంద్‌కు మద్దతుగా మంగళవారం నర్సాపూర్‌లోని ప్రైవేటు డగ్రీ, పిజీ కళాశాలల మేనేజ్‌మెంట్ కార్యవర్గ సభ్యులు. ఏబివిపి ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో పెద్దఎత్తున రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఫీజు రీయంబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్ కోసం పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అక్షయ్‌గౌడ్, నాయకులు సాయిరామ్, వరుణ్ భానుప్రసాద్, శ్రీశైలం, కరుణాకర్, మహేందర్, ప్రైవేటు డిగ్రీ, పిజీ కళాశాలల మేనేజ్‌మెంట్ కార్యవర్గ సభ్యులు, ఎల్లకీ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ఎన్. అశోక్‌కుమార్, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహిస్తున్న ప్రైవేటు డిగ్రీ, పిజీ కళాశాలల మేనేజ్‌మెంట్ కార్యవర్గ సభ్యులు ఏబివిపి నాయకులు

స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్

సమీక్ష సమావేశంలో పాల్గొన్న మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు

రామాయంపేట, అక్టోబరు 15, ప్రభాతవార్త

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం హైదరాబాదులోని గాంధీభవన్‌లో మహేష్‌కుమార్ అధ్యక్షతన ఉమ్మడి మెదక్ జిల్లా సమీక్ష సమావేశం జరిగింది. సమావేశంలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు, పార్లమెంట్ ఇన్‌చార్జి నీలం మధుముదిరాజ్ పాల్గొన్నారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలపై చర్చించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అనుసరించే విధానం గూర్చి చర్చించడం జరిగింది. నాయకులు, పార్టీ కార్యకర్తలు పార్టీ అమలు చేస్తున్న పథకాలు సోషల్ మీడియాలో చురుకుగా వచ్చేలా చూడాలని ఆయన కోరారు. అనంతరం టీపీసీసీ అధికార ప్రతినిధి పల్లె రాంచందర్‌గౌడ్ మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గంలో 20 ఏళ్ల నుంచి కాంగ్రెస్‌కు ప్రాతినిధ్యం లేనందున స్థానిక సంస్థలలో పార్టీకి అంతగా బలం లేకపోయిందని వివరించారు. అధిష్టానం ఉమ్మడి మెదక్ జిల్లాపై ప్రత్యేక దృష్టి సారించాలని, నామినేటెడ్ పదవులు, పార్టీ పదవులతో పాటు ఉమ్మడి మెదక్ జిల్లా అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీకి బలం చేకూరేలా ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన పార్టీ అధిష్టానానికి సూచించారు. అలాగే రాబోయే పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కోరారు. బీసీ కుల గణన త్వరగా పూర్తిచేసి ముదిరాజు సోదరులను బీసీ డి నుండి బీసీ ఏ లోకి మార్చడానికి కృషి చేస్తామని పీసీసీ అధ్యక్షుడు హామీ ఇచ్చారని రామచంద్రగౌడ్ తెలిపారు. కాంగ్రెస్‌పార్టీ 6 గ్యారెంటీలు ఒక్కటి ఒక్కటిగా అమలు చేస్తున్నందుకు పార్టీ అధిష్టానంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ డీసీసీ ఆంజనేయులుగౌడ్, సంగారెడ్డి డీసీసీ శ్రీమతి నిర్మాలజగ్గారెడ్డి, సిద్దిపేట డీసీసీ తూంకుంట నర్సారెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజారెడ్డి, దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి, సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటు నమోదుకు దరఖాస్తు ఫారాలు అందజేస్తున్న పిఆర్‌టియు టిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సామ్యానాయక్ తదితరులు

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు ఓటు నమోదు చేసుకోవాలి

పిఆర్‌టియు టిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సామ్యానాయక్

నర్సాపూర్, అక్టోబరు 15, ప్రభాతవార్త: కరీంనగర్, మెదక్, నిజామాబాద్, అదిలాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కోసం ఎమ్మెల్సీ ఎన్నికకు ఓటు నమోదు చేసుకోవాలని పిఆర్‌టియు టిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సామ్యానాయక్ అన్నారు. మంగళవారం నర్సాపూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సిహెచ్.విఠల్, ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఓటు నమోదుకు దరఖాస్తు ఫారాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సామ్యానాయక్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికకు ఓటు నమోదు చేసుకొని ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిఆర్‌టియు టిఎస్ అధికారఅభ్యర్థిగా వంగ మహేందర్‌రెడ్డి బరిలో ఉన్నందున ఆయనకు మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో నర్సాపూర్ మండల అధ్యక్షులు లక్ష్మినారాయణ, రాష్ట్ర కార్యదర్శి ఆంజనేయులు, మండల అసోసియేట్ అధ్యక్షులు ఇంతియాజ్, మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి, సభ్యులు వీరేశం, వెంకట్‌రెడ్డి, శ్రీకాంత్‌గౌడ్, బాల కిషన్, శ్రీనివాస్, సుచరిత, లక్ష్మి, నాగవేణి, సునీత, హేమలత, శంషాద్‌బేగం ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టిజన్ కార్మికులను రెగ్యులర్ పోస్టులో నియమించాలి

ఎమ్మెల్యే సునీతారెడ్డికి వినతిపత్రం ఇస్తున్న ఆర్టిజన్ కార్మికులు తదితరులు

నర్సాపూర్, అక్టోబరు 15, ప్రభాతవార్త: టివిఏసి జెఏసి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలో విద్యుత్ సంస్థలో పని చేస్తున్న ఆర్టిజన్ కార్మికులను రెగ్యులర్ పోస్టులలో కన్వర్షన్ ఇవ్వాలని కోరుతూ నర్సాపూర్‌లో ఎమ్మెల్యే సునీతారెడ్డికి వినతి పత్రం ఇచ్చారు. అదేవిధంగా టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జీ ఆవుల రాజిరెడ్డికి వినతి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులకు రెగ్యులర్ పోస్టులలో 19.556 మందికి కన్వర్షన్ ఇవ్వాలన్నారు. మేము సమాజం దృష్టిలో పర్మినెంట్ ఉద్యోగులమని కాని మేము పర్మినెంట్ ఉద్యోగులకు కాదని వినతి పత్రంలో పేర్కొన్నారు.ఈ విషయంలో ఎమ్మెల్యే సునీతారెడ్డి చొరవ తీసుకొని మీరు తప్పకుండా తమకు న్యాయం చేయాలని వారు కోరారు. అంతేగాక ఈ విషయమై సంబందిత రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి దీప్టికి తీసుకెళ్ళాలని ఆమె ను కోరడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఈ విషయమై సంబందిత రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రితో మాట్లాడి మీకు న్యాయం చేసెందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే సునీతారెడ్డి హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో టివిఏసి జెఏసి మెదక్ జిల్లా అధ్యక్షులు జిల్లా చైర్మన్ బిఎన్ స్వామి, సంగారెడ్డి జిల్లా చైర్మన్ రాములునాయక్, కో చైర్మన్ నాగరాజు, కన్వీనర్ దుర్గేశ్, జాయింట్ సెక్రటరీ సురేశ్, అడ్వైజర్ మహెందర్‌రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ జి.నాగరాజు, సివటియు జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు తదితరులుపాల్గొన్నారు.

హుస్నాబాద్ ప్రాంతాన్ని కరీంనగర్‌లో కలపాలి...!

హుస్నాబాద్ రూరల్, అక్టోబరు 15, ప్రభాతవార్త : గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హుస్నాబాద్ ప్రాంత ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఈ ప్రాంతాన్ని కరీంనగర్ జిల్లాలో తిరిగి కలపాలని హుస్నాబాద్ ప్రాంత ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన హాత్ సే హాత్ జోడో పాదయాత్ర సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఈ ప్రాంత ప్రజలు గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయంతో చేసిన నియోజకవర్గాల పునర్విభజనలో ఈ హుస్నాబాద్ ప్రాంతాన్ని మూడు జిల్లాలుగా విభజించారని తద్వార నియోజకవర్గ ప్రజలంతా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ ప్రాంతాన్ని పాత జిల్లా అయిన కరీంనగర్‌లో కలపుతామని ముఖ్యమంత్రితో పాటు స్థానిక శాసనసభ్యులు,రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌లు హామీ ఇచ్చిన వీడియో ప్రస్తుతం హుస్నాబాద్‌కు సంబంధించిన సామాజిక మాద్యమాల్లో చక్కర్లు కొడుతోంది.అయితే ఈ విషయంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు సంవత్సరం దగ్గరకు వస్తున్నా ఇప్పటి వరకు ఎలాంటి స్పష్టత ఇవ్వకపోవడంతో ఇప్పటికైనా స్పందిస్తారా లేదా అనే విషయంపై చర్చలు జరుగుతున్నాయి.ఈ విషయంపై స్థానిక మంత్రి,ప్రభుత్వం ఏవిధంగా స్పందిస్తుదో వేచిచూడాల్సిందే.

పశువుల్లో గాలికుంటు వ్యాధి పట్ల అప్రమత్తత అవసరం

-పశుసంవర్ధక శాఖ ఏడి రమేష్‌బాబు

గజ్వేల్, అక్టోబరు 15 (ప్రభాతవార్త):

పశువుల్లో గాలికుంటు వ్యాధి పట్ల పశుపోషకులు అప్రమత్తంగా ఉండాలని పశుసంవర్ధక శాఖ ఏడి డాక్టర్ రమేష్‌బాబు పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని రాజిరెడ్డిపల్లి గ్రామంలో గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ జకియొద్దీన్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశు ఆరోగ్య సంరక్షణ లక్ష్యంగా ఈనెల 15వ తేదీ నుండి నవంబర్ 14 వరకు అన్ని గ్రామాల్లో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. పశువుల నోటిలో, కాలి గిట్టల మధ్య పుండ్లు రావడం, జ్వరంగా ఉండటం గాలికుంటు వ్యాధి లక్షణాలని, ముఖ్యంగా ఈ వ్యాధి సోకిన పశువుల్లో పాల ఉత్పత్తి తగ్గుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని పశు వైద్యాధికారులను, గోపాలమిత్రలను సంప్రదించి పశువులకు ముందస్తు వైద్యం చేయించాలని పేర్కొన్నారు. రాజిరెడ్డి పశువైద్య శిబిరంలో 48 పశువులకు టీకాలు వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ బాలమణి శ్రీనివాస్‌రెడ్డి, పశువైద్య సిబ్బంది మీన, హాజీ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి

భూనిర్వాసితుల అభ్యంతరాలు స్వీకరించాం : ఆర్డీవో

నర్సాపూర్, అక్టోబరు 15, ప్రభాతవార్త: రీజినల్‌రింగ్ రోడ్డులో భూములు కోల్పోతున్న భూనిర్వాసిత రైతుల అవార్డు ఎంక్వైరీ కార్యక్రమంలో రైతులు తమ అభ్యంతరాలను తెలియపరిచారని ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. నర్సాపూర్‌లోని రైతువేదికలో భూనిర్వాసిత రైతులతో విచారణ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలో రీజినల్‌రింగ్ రోడ్డులో భూముల కోల్పోతున్న రెండు గ్రామాలు రెడ్డిపల్లి, కొంతాన్‌పల్లి రైతులతో అవార్డు ఎంక్వైరీ నిర్వహించామన్నారు. సమావేశంలో భూనిర్వాసిత రైతులు ఇచ్చిన అభ్యంతరాలను తెలియజేయగా వాటిని స్వీకరించామని తెలిపారు. ఈ భూముల్లో అభ్యంతరాలపై ముందుగా రైతులకు సమాచారం అందించి మళ్లీ అభ్యంతరాలున్న భూములు రీసర్వే చేసి సమస్య పరిష్కరిస్తామని ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. కాగా రెడ్డిపల్లి గ్రామానికి చెందిన రైతులు కొద్ది మంది మాత్రమే వచ్చారు. మరి కొంత మంది రైతులు ఆర్డీవో కార్యాలయంలో దరఖాస్తులను సమర్పించారు. కార్యక్రమంలో అధికారులు, భూనిర్వాసిత రైతులు పాల్గొన్నారు.

దసరాకు ఆర్టీసి డిపోకు భారీ ఆదాయం : డిఎం

జహీరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త: దసరా పర్వదినాలను పురస్కరించుకుని జహీరాబాద్ ఆర్టీసి డిపో భారీగా ఆదాయం వచ్చిందని డిపో మేనేజర్ జాకీర్ హుస్సేన్, అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్‌లు పేర్కొన్నారు. దసరా స్పెషల్ ఆపరేషన్-2024లో భాగంగా రిటర్న్ జర్నీ ప్రయాణికుల కొరకు సోమవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులు, రెగ్యూలర్ సర్వీసుల ద్వార 43752 మంది ప్రయాణీకులు ఆర్టీసి బస్సుల్లో తమ గమ్యస్థానాలకు చేరుకున్నారన్నారు. ప్రయాణీకుల రద్దీకి అనుగుణంగా బస్సులు నడిపి స్పెషల్ ఆపరేషన్‌లో భాగస్థులైన అద్దె బస్సు, డిపో సిబ్బందిని డిపో మేనేజర్ ప్రత్యేకంగా అభినందించారు. బస్టాండులో మహిళ దొంగలించిన సెల్ ఫోన్‌ను. 51వేల రూపాయలను పట్టుకున్న గంగామణి, సౌజన్యలను డిపో మేనేజర్ ప్రత్యేకంగా అభినందించారు.

మానవతావాది రతన్ టాటా

హుస్నాబాద్ రూరల్, అక్టోబరు 15, ప్రభాతవార్త : మానవతావాది రతన్ టాటా అని ముదిరాజ్ మహాసభ హుస్నాబాద్ మండల అధ్యక్షులు పెన్న బోయిన శ్రీనివాస్ అన్నారు. సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ దివంగత నేత రతన్ టాటా అని,ఆయన దేశానికి చేసిన సేవలు వెలకట్టలేనివన్నారు.దేశంలో ఎన్నో కంపెనీలు ఏర్పాటు చేసి ఎంతో మందికి ఉపాధి కల్పించడంతో పాటు ఎలాంటి లాభాపేక్ష లేకుండా సమాజ సేవచేశారని గుర్తు చేశారు.కరోనా సమయంలో దేశం అంతా కరోనా విపత్కర పరిస్థితిలో ఉన్న సమయంలో 15వందల కోట్లు ప్రభుత్వానికి అందజేసిన విషయాన్ని గుర్తు చేశారు.మానవతా వాది రతన్‌టాటాకు కేంద్ర ప్రభుత్వం భారతర్న ప్రకటించి గౌరవించాలన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో మాత్రలు కరువు...!

హుస్నాబాద్ టౌన్, అక్టోబరు 15, ప్రభాతవార్త : పట్టణంలోని బస్తీ దవాఖానాలో బిపి, షుగర్ మాత్రలు కరువయ్యాయని రోగులు లబోదిబోమంటున్నారు. వివరాల్లోకి వెళ్తే మంగళవారం పట్టణంలోని గోదాం గడ్డలో ఉన్న బస్తీ దావాఖానాలో బిపి,షుగర్ మాత్రలు లేకపోవడంతో రోగులు వెనుతిరిగినట్లు తెలుస్తోంది.అయితే ఆసుపత్రికి వచ్చి నిరాశతో భయటకు వెల్తున్న రోగులను ఆసుపత్రిలో సౌకర్యాల గురించి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్ అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రిలో మందు బిల్లలు లేకపోవడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.ఈ విషయంపై ఆసుపత్రి సూపరిండెంట్,వైద్యులు, రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,వైద్య విధాన పరిషత్ ముఖ్య కార్యదర్శి,సిద్దిపేట జిల్లా కలెక్టర్‌లు వెంటనే స్పందించి ఆసుపత్రిలో అవసరమైన మందు బిల్లలు పంపించి ఈ ప్రాంత ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని

సూచించిన టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, మంత్రి దామోదర

సిద్దిపేట అర్బన్, అక్టోబరు 15, ప్రభాతవార్త : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన పేదకలు అందేలా చూడాలని టీఎసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్,ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహా సూచించినట్లు సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు) తెలిపారు. హైదారాబాద్‌లోని గాంధీ భవన్‌లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో పాల్గొని టిపిసిసి అధ్య క్షులు మహేష్‌కుమార్‌గౌడ్,మంత్రి దామోదర రాజనరసింహాను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రం అభివృద్ధి చెందడంతో పాటు అన్నివర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి, టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్,జిల్లా మంత్రుల సూచనలతో పార్టీని మరింత బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గయాజుద్దీన్, నజ్జు, మధు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్‌ను సన్మానిస్తున్న అత్తు

మాజీ మంత్రి హారీష్‌రావును కలిసిన ఎమ్మెల్యే సునీతారెడ్డి తదితరులు

మాజీ మంత్రి హారీష్‌రావును కలిసిన ఎమ్మెల్యే సునీతారెడ్డి

నర్సాపూర్, అక్టోబరు 15, ప్రభాతవార్త: విజయదశమి పండగను పురస్కరించుకొని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావును హైదరాబాద్‌లోని కోకాపేటలో ఆయన నివాసగృహంలో మంగళవారం ఎమ్మెల్యే సునీతారెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు పబ్బా మహేశ్‌గుప్త, పట్టణ అధ్యక్షులు పంబళ్ళ బిక్షపతి, కౌన్సిలర్‌లు పంబళ్ల రాంచందర్, సరితా ఆంజనేయులుగౌడ్, గొర్రె వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జైపాల్‌రెడ్డిని పరామర్శించిన నరోత్తం

న్యాల్‌కల్, అక్టోబరు 15, ప్రభాతవార్త: అనారోగ్యంతో అవస్థలు పడి ఆసుపత్రిలో చికిత్స అందుకుని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న జైపాల్‌రెడ్డిని మంగళవారం టిఎస్ ఎస్‌సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఏర్పుల నరోత్తం పరామర్శించారు. హద్నూర్ గ్రామంలోని జైపాల్‌రెడ్డి నివాసానికి చేరుకుని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో బాల్‌రాజ్, షాహీద్ పటేల్, నర్సా రెడ్డి, వెంకట్‌రెడ్డి, వెంకట్, షకీల్ తదితరులు ఉన్నారు.

పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

చౌటకూరు, అక్టోబరు 15, ప్రభాతవార్త: ఈ నెల 15వ తేదీ నుంచి నవంబరు 28వ తేదీ వరకు మండలంలోని ఆయా గ్రామాల్లో నిర్వహించే పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ విశాల్‌కుమార్ తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామంలో శిబిరాలు నిర్వహించి ఆవులు, గేదెలకు గాటికుంట నివారణ టీకాలు వేస్తామని, అందుకు రైతులు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామంలో నిర్వహించే శిబి రాల వివరాలు ఒక రోజు ముందుగానే గ్రామంలో టాం టాం వేయిస్తా మన్నారు. పశువులకు గాలికుంట వ్యాధి సోకకుండా ముందస్తుగా వేస్తున్న టీకాలను రైతులు తాము సాకుతున్న పాడి గేదెలకు వేయించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రభాకర్‌తో పాటు రైతులు పాల్గొన్నారు.

తాత్కాలిక ప్రాతిపదికన ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

వట్‌పల్లి, అక్టోబరు 15, ప్రభాతవార్త: మండల పరిధిలోని పోతులబోగుడ ఆదర్శపాఠశాలలో తాత్కాలిక ప్రాతిపాదికన 2024-25 సంవత్సరానికిగాను గణితం బోధించుటకు ఎఎస్‌సి,బిఇడి అర్హత కలిగినవారు పిజిటి ఉపాధ్యాయులకు దరఖాస్తులకు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఎం.దీనా మంగళవారం తెలియజేశారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 18వ తేదీ ఉదయం 10-30 ని.లకు ఇంటర్వూ